


# వార్త వేకువ

తెలుగు దినపత్రిక

నిజం వైపు నిరంతరం...

PRGI No: TGTEL/26/A2290








ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : ఆవనగంటి అనిల్ కుమార్ సంపుటి : 01 సంచిక : 106 వెల : 4 పేజీలు : 08 శుక్రవారం 14 - 08 - 2026





## 'సర్' పేరుతో మోసపూరిత కాల్స్, ఎస్సెమ్మెస్‌లు

- ఓటర్లకు తెలంగాణ సీఈవో హెచ్చరిక
- ఫారం తిరస్కరణకు గురైందంటూ రూ.5 కట్టాలని మోసపూరిత సందేశాలు
- బ్యాంకు వివరాలు, పాస్‌వర్డ్‌లు చెప్పొద్దని అధికారుల సూచన
- ఎన్నికల సంఘం ఇలాంటి కాల్స్ చేయదని, డబ్బులు అడగదని స్పష్టీకరణ
- అనుమానిత సందేశాలపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి

**వార్త వేకువ , హైదరాబాద్, ఆగస్టు 13 :**
ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) పేరుతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ - మిగతా 2 లో

## ఎర్రకోట పేలుడికి ఏక్యూఐఎస్ కారణం




- అధికారికంగా తేల్చిన ఐక్యరాజ్య సమితి
- రెడ్‌ఫోర్ట్ పేలుడికి ఏక్యూఐఎస్ కారణమని యూఎన్ఎస్సీ నివేదిక
- 2025 నవంబర్ 10న జరిగిన పేలుడులో 11 మంది మృతి
- దాడిని తొలుత జైష్-ఎ-మొహమ్మద్ పని అని అనుమానాలు
- పేలుడికి ఉపయోగించిన కారును ఉమర్-ఎ-నబీ నడిపినట్లు గుర్తింపు

**వార్త వేకువ ,ఢిల్లీ, ఆగస్టు 13 :**
దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో 2025 నవంబర్‌లో జరిగిన పేలుడికి అల్‌ఖైదా అనుబంధ సంస్థ 'అల్‌ఖైదా ఇన్ ద ఇండియన్ సబ్‌కాంటినెంట్' (ఏక్యూఐఎస్) కారణమని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి - మిగతా 2 లో

## భూకంపంతో కంపించిన లడఖ్

- రిక్టర్ స్కేలుపై 5.5గా నమోదు
- లడఖ్ లోని లేహ్‌లో భూకంపం
- ఉదయం 6 గంటల సమయంలో ప్రకంపనలు
- భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం
- ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని వెల్లడి




**వార్త వేకువ ,ఢిల్లీ, ఆగస్టు 13 :**
లడఖ్ లోని లేహ్ ప్రాంతంలో గురువారం ఉదయం భూప్రకంపనలు సంభవించాయి. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.5గా నమోదైనట్లు జాతీయ భూకంప విజ్ఞాన కేంద్రం (నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ) వెల్లడించింది. ఈ భూకంపం కారణంగా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదని అధికారులు ధ్రువీకరించడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే, ఉదయం సుమారు 6 గంటల సమయంలో లేహ్‌లో భూమి కంపించింది. భూ ఉపరితలానికి - మిగతా 2 లో

## పార్లమెంట్ చరిత్రలో కొత్త అధ్యాయం!

- ఆరు చరణాల జాతీయ గేయం ఆలాపన
- ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ సహా సభ్యుల హాజరు
- 'వందేమాతరం'కు చట్టబద్ధ రక్షణ వచ్చిన కొద్ది రోజులకే ఘటన
- రాజ్యసభ కూడా 'వందేమాతరం'తోనే ముగింపు
- చివరి రోజు సైతం విపక్షాల నిరసనలు



**వార్త వేకువ ,ఢిల్లీ, ఆగస్టు 13 :**
పార్లమెంట్ చరిత్రలో గురువారం అరుదైన ఘట్టం చోటుచేసుకుంది. వర్షాకాల సమావేశాల చివరి రోజు లోక్‌సభ - మిగతా 2 లో

## కాంగ్రెస్ ఉన్నంత కాలం దేశంలో లౌకికవర్గాలకు మనుగడ

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- బంజారాహిల్స్‌లోని మైనారిటీస్ ఎక్సలెన్స్ సమ్మిట్ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి
- బీఆర్ఎస్ హయాంలో గ్రూప్-1 నియామకాల ఊసే లేదని విమర్శ
- హిందూ, ముస్లింలను వేర్వేరుగా చూడనని, రెండు కళ్లలా చూస్తానని స్పష్టం
- కాంగ్రెస్ పాలనలో మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్లు ఇచ్చామన్న సీఎం రేవంత్‌రెడ్డి



**వార్త వేకువ , హైదరాబాద్, ఆగస్టు 13 :**
కాంగ్రెస్ అంటే సెక్యులర్ పార్టీ అని హిందూ, ముస్లింలను రెండు కళ్లలా కాంగ్రెస్ చూస్తుందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లను కాంగ్రెస్ ఇచ్చిందని తెలిపారు. బంజారాహిల్స్‌లో మైనారిటీస్ ఎక్సలెన్స్ సమ్మిట్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమ్మిట్‌లో ముఖ్యమంత్రితో పాటు మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అజారుద్దీన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం సర్టిఫికెట్లు చూసి కాదని, నైపుణ్యాలు చూసి ఉద్యోగం ఇస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో మైనార్టీలకు రిజర్వేషన్లను తీవ్రంగా వ్యతిరేకించారని, మైనార్టీ రిజర్వేషన్ల రద్దుకు హైకోర్టు, సుప్రీంకోర్టులను ఆశ్రయించారని రేవంత్ రెడ్డి తెలిపారు. మైనార్టీ రిజర్వేషన్లను రద్దు చేయడంలో మోదీ, అమిత్‌షా విఫలమయ్యారని విమర్శించారు. తెలంగాణలో బీజేపీ వస్తే మైనార్టీ రిజర్వేషన్లు రద్దు చేస్తామని అమిత్‌షా చెప్పారని, గుజరాత్‌లో మైనార్టీ రిజర్వేషన్లు రద్దు చేసి చూపాలని సవాల్ విసిరామని అన్నారు. కాంగ్రెస్ ఉన్నంతకాలం దేశంలో లౌకిక వర్గాలకు మనుగడ ఉంటుందని, లౌకిక వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పోరాడుతుందని స్పష్టం - మిగతా 2 లో

## కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరపాలి



- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై రఘునందన్ రావు ధ్వజం
- కాళేశ్వరం, యూనిటీ మాల్ అక్రమాలపై డీపీఆర్ నుంచి విచారణ జరిపించాలన్న రఘునందన్ రావు
- కాంగ్రెస్ తప్పులపై కూడా విచారణ జరపాలని డిమాండ్
- ప్రజలను దోచుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ లు పోటీ పడుతున్నాయని విమర్శ

**వార్త వేకువ , హైదరాబాద్, ఆగస్టు 13 :**
కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అక్రమాలపై కేవలం మూడు బ్యారేజీలకు మాత్రమే పరిమితం కాకుండా, డీపీఆర్ తయారీ నుంచి ముగింపు చెల్లింపుల వరకు సీబీఐ చేత సమగ్ర - మిగతా 2 లో



## హైడ్రా కమిషనర్‌పై హైకోర్టు ఆగ్రహం

- సుమోటోగా కోర్టు ధిక్కరణ నోటీసులు
- హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై హైకోర్టు సుమోటో విచారణ
- స్టే ఉన్నా ఆస్తులు కూల్చివేయడంపై తీవ్ర ఆగ్రహం
- తమ ఆదేశాలు లేకుండానే కూల్చివేతలు జరిగాయన్న మేడ్చల్ కలెక్టర్
- రెండు వారాల్లో వివరణ ఇవ్వాలని రంగనాథ్‌కు ధిక్కరణ నోటీసులు
- అన్ని జిల్లాల కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ

**వార్త వేకువ , హైదరాబాద్, ఆగస్టు 13 :**
కోర్టు స్టే ఉత్తర్వులు అమలులో ఉన్నప్పటికీ ప్రైవేటు ఆస్తులను కూల్చివేయడంపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ వ్యవహారంలో హైదరాబాద్ డిజాస్టర్ - మిగతా 2 లో



## ఇవాళ జైలులో నన్ను కూడా అవమానించారు

- వైసీపీ అధినేత జగన్
- కర్నూలు జైలులో ఎమ్మెల్యే విరూపాక్షిని పరామర్శించిన జగన్
- చంద్రబాబు రెడ్ బుక్ పాలనతో ప్రతిపక్షాన్ని అణిచివేస్తున్నారని ఆరోపణ
- బాధితులే నిందితులుగా మారుతున్నారని, విరూపాక్షి ఘటనే ఉదాహరణ అన్న జగన్
- బీసీ, మైనారిటీ నేతలను లక్ష్యంగా చేసుకుని కేసులు పెడుతున్నారని విమర్శ

**వార్త వేకువ , కర్నూలు , ఆగస్టు 13 :**
రాష్ట్రంలో అధికార దుర్వినియోగం ఏ స్థాయిలో ఉందో చెప్పడానికి ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి అరెస్టు ఘటనే నిలువెత్తు - మిగతా 2 లో

## ఏపీలో మోగనున్న స్థానిక నగారా




- ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు తొలి అడుగు
- ఓటర్ల జాబితాల ప్రచురణకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్
- సెప్టెంబర్ 3న పురపాలికల్లో, ఆగస్టు 17న కొన్ని పంచాయతీల్లో జాబితాల ప్రకటన
- ఆగస్టు 31లోగా గ్రామ పంచాయతీల్లో పోలింగ్ కేంద్రాల ఖరారుకు ఆదేశాలు
- సెప్టెంబర్, అక్టోబర్‌లో ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని అంచనా

**వార్త వేకువ , అమరావతి, ఆగస్టు 13 :**
ఏపీ లో ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి కీలక ముందడుగు - మిగతా 2 లో

## 2028 నాటికి భారత్ మెచ్చిన రాజధానిగా అమరావతి

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- అమరావతిలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతం
- 190 కిమీ ఔటర్, 96 కిమీ ఇన్నర్ రింగురోడ్డు కేంద్రం మంజూరు చేసింది
- 2028 నాటికి భారత్ మెచ్చిన రాజధానిగా అమరావతిని ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభిస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- 21.77 కిలోమీటర్ల పొడవైన సీడ్ యాక్సెస్ రోడ్డును ప్రారంభించిన చంద్రబాబు
- బకింగ్‌హామ్ కెనాల్‌పై 4 వరుసల స్టీల్ బ్రిడ్జిని ప్రారంభించిన సీఎం



**వార్త వేకువ , అమరావతి, ఆగస్టు 13 :**
2028 నాటికి భారత్ మెచ్చిన రాజధానిగా అమరావతిని ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. 190 కిలోమీటర్ల అవుటర్, 96 కిలోమీటర్ల ఇన్నర్ రింగురోడ్డును కూడా కేంద్రం మంజూరు చేసిందన్నారు. సింధూ నాగరికత తరహాలోనే రాజధాని నగరంలో సీడ్ యాక్సెస్ రహదారులు నిర్మాణం జరుగుతున్నాయన్నారు. 2047 నాటికి ఏపీని స్వర్ణాంధ్ర చేయాలన్న సంకల్పం తీసుకున్నామన్న సీఎం, మరి మీరు ఏం సంకల్పం చేస్తారని ప్రశ్నించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని చేతిలో జాతీయ జెండా, మనస్సులో అజెండాతో సాధించాల్సిన లక్ష్యాన్ని సంకల్పం చేయాలని సూచించారు. అనునిత్యం ప్రజల సంకల్పాన్ని నెరవేర్చుకునే ఆలోచనలు చేస్తే రాష్ట్రాభివృద్ధి, దేశాభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. మనకు స్వాతంత్ర్యం ఎందుకు వచ్చిందో అంతా మర్చిపోతున్నామని అన్నారు. కేవలం జెండా వందనం ఒక్కటే కాదు దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టటం ముఖ్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. రైతులు, విద్యార్థులు, కార్మికులు, వ్యాపారులు ఎవరైనా తమ ప్రాంతాల్లో కృషి చేయాలని కోరారు. ప్రతీ ఇల్లు, వాణిజ్య సంస్థ పైనా జాతీయ జెండా ఎగరాలన్నారు. మండల, అసెంబ్లీ నియోజకవర్గాలు, జిల్లాల్లో తిరంగ ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. ఓ ప్రజా ఉద్యమంగా తిరంగ ర్యాలీ జరగాలని, వచ్చే 21 ఏళ్లలో వికసిత్ భారత్‌గా - మిగతా 2 లో

# సంపాదకీయం

## 'ఏఐ చింపాజీ' మనిషి!



చాట్‌జీపీటీకి పోటీగా, 2023లో 'ఎక్స్'ఏఐని స్థాపించిన ఎలాన్ మస్క్ తన ప్రధాన కంపెనీలైన టెస్లా, స్పేస్ ఎక్స్‌లలో కూడా ఏఐ టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు. ఏఐ అభివృద్ధి, ఏఐ వినియోగాలలో అప్రమత్తంగా లేకపోతే... జీవపరిణామ క్రమంలో మనిషి తన తెలివి తేటల్లో చింపాజీలను మించిపోయినట్లే, కృత్రిమ మేధ పరిణామ కాలంలో 'ఏఐ చింపాజీలు' మనిషి మేధస్సును దాటి వెళ్లే ప్రమాదం ఉందని మస్క్ అంటున్నారు."నేను ఇంకో ఊహ కూడా చెబుతున్నాను. 2036 నాటికి డబ్బుకు అసలు విలువ ఉండదు. లేదా, డబ్బు అవ సరం ఉండదు. మీకు డబ్బు ఎందుకు కావాలి? వస్తు వులు, సేవలు కొనడానికి. అంటే ఆహారం, ఇల్లు, రవాణా, వినోదం, వైద్యం కోసం. ఒకవేళ హ్యూమ నాయిడ్ రోబోలు (మనిషిలాంటి రోబోలు), ఏఐ కలిసి మనుషులు వాడేదాని కంటే చాలా ఎక్కువ వస్తువులను, సేవలను అందించగలిగితే, ఇక డబ్బుతో ఏం పని ఉంటుంది? మిషన్లే అన్నింటినీ దాదాపు రూపాయి ఖర్చు లేకుండా తయారు చేస్తున్నప్పుడు అవసరాల కొరత అనేది తుడిచిపెట్టుకుపోతుంది. అప్పుడు వస్తు సేవలను పంపిణీ చేయటానికి డబ్బును ఒక సాధనంగా వాడే పద్ధతి పూర్తిగా పనికిరాకుండా పోతుంది. (ఉదా: 10 ఆపిల్స్ మాత్రమే ఉన్నాయి, కానీ 100 మంది మనుషులు ఉన్నారు. ఇప్పుడు ఆ 10 ఆపిల్స్ ఎవరు పొందుతారు? ఎవరి దగ్గర డబ్బు ఉంటే వారు. కానీ ఏఐ, రోబోల వల్ల 10,000 ఆపిల్స్ ఉత్పత్తి జరిగి అందరికీ, అవసరానికి సరిపడా ఉన్నప్పుడు డబ్బు లేనివాళ్లు కూడా వాటిని పొందగలుగుతారు."కేవలం డిజిటల్ రూపంలోనే కాకుండా రోబోల రూపంలో కూడా టెక్నాలజీ బయటి ప్రపంచంలోకి వచ్చినప్పుడు, అంటే వందల మిలియన్ల హ్యూమనాయిడ్ రోబోలు పనిచేస్తున్నప్పుడు అవి సాఫ్ట్‌వేర్‌ను మార్చే తెలివితేటలు ప్రదర్శించి, మన చుట్టూ ఉన్న భౌతిక ప్రపంచాన్ని ప్రభావితం చేయటం ప్రారంభి స్తాయి. ఆర్థికశాస్త్రంలో ఉత్పత్తి అనేది ఎప్పుడూ మను షుల కష్టం, వారి పని సామర్థ్యంపైనే ఆధారపడి ఉంటుంది. కానీ డిజిటల్ తెలివితేటలతో నడిచే కోట్లాది రోబోలు మనకు అందుబాటులోకి వస్తే, అది ఒక పరి మితి లేని ఆర్థిక వ్యవస్థను సృష్టిస్తుంది. మనం చూడ బోయే ఈ భారీ మార్పును పోల్చడానికి చరిత్రలో ఎటువంటి ఉదాహరణా లేదు. ఎందుకంటే పరిమితి లేని పనిశక్తిని తట్టుకునేలా మన పాత ఆర్థిక నమూనాలు తయారవ్వలేదు."ప్రభుత్వాలు నేరుగా ప్రజలందరికీ 'యూనివర్సల్ హై ఇన్‌కమ్' (చాలా ఎక్కువ ఆదాయం) చెక్కులను ఇవ్వా లని నేను భావిస్తున్నాను. చాలామంది నన్ను అడుగు తుంటారు: 'దీనికి డబ్బు ఎక్కడి నుంచి వస్తుంది? ఇష్టమొచ్చినట్లు నోట్లు ముద్రిస్తే తీవ్రమైన ద్రవ్యోల్బణం రాదా?' అని. కానీ సాధారణంగా వస్తువులు తక్కువగా ఉండి, ప్రజల దగ్గర డబ్బు ఎక్కువగా ఉన్నప్పుడే ధరలు పెరుగుతాయి. కానీ ఇక్కడ దానికి పూర్తిగా విరుద్ధంగా జరుగుతుంది. రోబోలు తయారుచేసే వస్తువుల ఉత్పత్తి వేగంగా పెరుగుతుంది. కాబట్టి ఎంత భారీగా డబ్బులు ముద్రించినా, వస్తువుల ఉత్పత్తి అంతకంటే వేగంగా పెరుగుతుంది కాబట్టి ధరలు తగ్గడమే జరుగుతుంది."మనకంటే ఎంతో తెలివైన డిజిటల్ సూపర్--ఇంటెలిజెన్స్‌ను నేను కానీ, లేదా ఏ మనిషి కానీ నియంత్రించగలరని అనుకోవడం మన భ్రమ అవుతుంది. పదేళ్లలో, కృత్రిమ మేధ (ఏఐ) మనుషులందరి ఉమ్మడి తెలివితేటలను దాటిపోతుంది. ప్రకృతిని ఒకసారి చూడండి. మనుషులకు, చింపాంజీలకు మధ్య ఉన్న తెలివితేటల తేడా కంటే, సూపర్--ఏఐకి, మనుషులకు మధ్య ఉన్న తేడా చాలా ఎక్కువై... చింపాంజీలే ప్రపంచాన్ని ఏలితే ఏలా ఉంటుందో ఆలోచించండి. ఇప్పుడు మన ముఖ్య లక్ష్యం ఏంటంటే, ఆ సూపర్--ఇంటెలిజెన్స్‌ను మనుషుల శ్రేయస్సుకు, పురోగతికి అనుకూలంగా పనిచేసేలా చూసుకోవడమే."నిజం చెప్పాలంటే నేను రాజకీయాల్లో కొంచెం ఎక్కువ జోక్యం చేసుకుని, కాస్త ముందుకు వెళ్లానని అనిపిస్తోంది. అధికారిక రాజకీయ పదవులు చేపట్టడం లేదా 'డాడ్జ్' (డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియె న్సీ)ని నిర్వహించడం కంటే, నేను స్పేస్‌ఎక్స్, టెస్లా, ఏఐ సంస్థలను అభివృద్ధి చేయటంపైనే దృష్టి పెట్టి ఉంటే బాగుండేది. ప్రభుత్వ పనులను సరళీకృతం చేయడం, పన్ను చెల్లింపుదారుల డబ్బు వృథా కాకుండా చూడడం, అవినీతి ఖర్చులను అరికట్టడమే నా ముఖ్యో ద్దేశం. కానీ రాజకీయ రంగం విషపూరితమైనది, అక్కడ నాపై విపరీతమైన విమర్శలు వచ్చాయి. అది చివరికి నా అసలు లక్ష్యం నుంచి నా దృష్టిని మళ్లించింది.

## 'సర్' పేరుతో మోసపూరిత కాల్స్, ఎస్సెమ్మెస్‌లు

**మొదటిపేజీ తరువాయి -** రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుదర్శన్ రెడ్డి గురువారం హెచ్చరించారు. నగదుతో పాటు సున్నితమైన బ్యాంకింగ్ వివరాలను దొంగిలించేందుకు కొందరు మోసపూరిత ఫోన్ కాల్స్, సందేశాలు పంపుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. ఈ నేరగాళ్లు అనుసరిస్తున్న మోసపూరిత విధానాల గురించి సీఈఓ కార్యాలయం సవివరంగా వెల్లడించింది."ఓటరు గుర్తింపు కార్డులోని వివరాలు, 'సర్' ఫారంలోని వివరాలతో సరిపోలడం లేదని, అందుకే మీ దరఖాస్తు తిరస్కరణకు గురైందంటూ ఓటర్లకు సందేశాలు పంపుతున్నారు. సవరణ కోసం ఒక నంబర్‌కు కాల్ చేయాలని లేదా వాట్సాప్ లింక్‌పై క్లిక్ చేయాలని వారు సూచిస్తున్నారు. ఆ తర్వాత, నామమాత్రంగా రూ.5 చెల్లించాలని కోరుతూ, నెట్ బ్యాంకింగ్, క్రెడిట్/డెబిట్ కార్డుల లాగిన్ వివరాలు, పాస్‌వర్డ్‌లు, సీవీవీ నంబర్లు, ఏటీఎం పిన్‌ల వంటి అత్యంత రహస్య సమాచారాన్ని కాజేసే ప్రయత్నం చేస్తున్నారు" అని సీఈవో వివరించారు.భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) కానీ, తెలంగాణ సీఈఓ కార్యాలయం కానీ ఓటర్లకు ఇటువంటి సందేశాలు పంపదని, ఫోన్ కాల్స్ చేయదని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఇటువంటి మోసపూరిత సమాచారాన్ని నమ్మవద్దని, ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యక్తిగత, ఆర్థిక వివరాలను పంచుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరగాళ్ల బారిన పడితే వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పూర్తిగా ఉచితమని, దీనికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని అధికారులు స్పష్టం చేశారు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లోనూ ఇటువంటి మోసాలు జరుగుతున్నట్లు నివేదికలు అందుతున్నాయని, ముఖ్యంగా వృద్ధులు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే అధికారిక ఈసీఐ ప్లాట్‌ఫారమ్‌లను సంప్రదించాలని లేదా నేరుగా తమ బూత్ స్థాయి అధికారులను కలవాలని అధికారులు సూచించారు.

## కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరపాలి



**మొదటిపేజీ తరువాయి -** విచారణ జరిపించాలని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తు కోరుతూ కేంద్రానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే లేఖ రాయాలని, తానే స్వయంగా కేంద్ర హోంమంత్రిని కలిసి విచారణ ముందుకు సాగేలా కృషి చేస్తానని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ. 202 కోట్ల నిధులు, రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన భూమితో చేపట్టనున్న 'యూనిటీ మాల్' ఒప్పందంలో అవినీతి జరిగిందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలపైనా విచారణ జరగాలని రఘునందన్ రావు అన్నారు. గతంలో కేటీఆర్ తప్పు చేస్తే విచారణ జరిపినప్పుడు, ఇప్పుడు కాంగ్రెస్ తప్పులపైనా దర్యాప్తు ఎందుకు ఉండకూడదని ప్రశ్నించారు. 2018లో బీఆర్ఎస్ హయాంలో జరిగిన 10 ఎకరాల భూకేటాయింపుతో పాటు ప్రస్తుత యూనిటీ మాల్ ఒప్పందంపై కేంద్ర దర్యాప్తు సంస్థలు, కేంద్ర విజిలెన్స్ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌లో ఎకరం భూమి విలువ వందల కోట్లకు చేరిందని, ప్రజల ఆస్తులను విక్రయించే హక్కు ప్రభుత్వాలకు లేదని, అవి కేవలం కస్టోడియన్లుగా మాత్రమే ఉండాలని ఎంపీ తేల్చి చెప్పారు. రాష్ట్రంలో ప్రజల సొమ్మును దోచుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ పడుతున్నాయని, అవినీతిలో ఈ రెండూ ఒకే నాణేనికి ఇరువైపులా ఉన్న అన్నదమ్ముల్లా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. రింగ్ రోడ్డు, ఫార్ములా-ఈ రేస్, కాళేశ్వరం వంటి విషయాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మాట మారుస్తూ ప్రజల దృష్టిని మళ్లిస్తోందని విమర్శించిన ఆయన, ఈ దోపిడీకి ముగింపు పలకాలంటే తెలంగాణలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం రావాలని పిలుపునిచ్చారు.

# ఏపీలో మోగనున్న స్థానిక నగారా



**మొదటిపేజీ తరువాయి -** పడింది. రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ఓటర్ల జాబితాల ప్రచురణకు నోటిఫికేషన్లు జారీ చేయడంతో ఎన్నికల ప్రక్రియ అధికారికంగా ప్రారంభమైనట్టయింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా, మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో సెప్టెంబర్ 3న ఫొటో ఎలక్టోరల్ రోల్స్‌ను ప్రచురించాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే, గతంలో జాబితాలు ప్రచురించని 20 గ్రామ పంచాయతీల్లో ఆగస్టు 17న ఓటర్ల జాబితాలను ప్రకటించాలని స్పష్టం చేశారు.ఈ మేరకు ఎన్నికల నిర్వహణకు యంత్రాంగాన్ని సిద్ధం చేసే పనులను ఎస్ఈసీ వేగవంతం చేసింది. ఇటీవల మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖల కార్యదర్శులతో కమిషనర్ పునేఠా సమావేశమై ఏర్పాట్లపై చర్చించారు. ఎన్నికల నిర్వహణలో మొదటి దశ అయిన ఓటర్ల జాబితాల ప్రకటనతో ఈ కసరత్తు మొదలైంది. రాష్ట్రవ్యాప్తంగా 123 కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లోని 4,033 డివిజన్లు, వార్డులకు ఓటర్ల జాబితాలను ప్రచురించనున్నారు. వీటిలో 17 కార్పొరేషన్లు, 88 మున్సిపాలిటీలు, 18 నగర పంచాయతీలు ఉన్నాయి. 2021లో కొన్ని చోట్ల న్యాయస్థానాల్లో కేసుల కారణంగా ఎన్నికలు నిలిచిపోగా, ఈసారి అన్నిచోట్లా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.మరోవైపు, గ్రామ పంచాయతీల్లో కూడా ఎన్నికల ప్రక్రియ ఊపందుకుంది. ఈ నెల 21 నుంచి 31వ తేదీలోగా రాష్ట్రంలోని 13 వేలకు పైగా గ్రామ పంచాయతీల్లో పోలింగ్ కేంద్రాల జాబితాలను ప్రచురించాలని, వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ఖరారు చేయాలని ఆదేశించారు. 2026 జనవరి 1వ తేదీని అర్హతగా తీసుకుని తుది ఓటర్ల జాబితాలను సిద్ధం చేయనున్నారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో మేయర్లు, ఛైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్ పదవులకు రిజర్వేషన్లను ఖరారు చేసే అవకాశం ఉంది. ఈ పరిణామాలతో అంతా ప్రణాళిక ప్రకారం జరిగితే సెప్టెంబర్ లేదా అక్టోబర్ నెలల్లో స్థానిక ఎన్నికలు జరగవచ్చని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# ఇవాళ జైలులో నన్ను కూడా అవమానించారు

**మొదటిపేజీ తరువాయి -** నిదర్శనమని వైసీపీ అధినేత జగన్ అన్నారు. కర్నూలు జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్న ఎమ్మెల్యే విరూపాక్షిని గురువారం ఆయన ములాఖత్‌లో భాగంగా కలిశారు. అనంతరం జైలు బయట మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు 'రెడ్ బుక్' రాజ్యాంగాన్ని అమలు చేస్తూ, ప్రతిపక్ష నేతలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.తాను ఇవాళ జైలుకు వస్తే తనను కూడా అవమానించే ప్రయత్నం చేశారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. "ఒక మాజీ ముఖ్యమంత్రిగా వచ్చిన నన్ను లోపల కూర్చోబెట్టి ఫోటో తీయకుండా, గ్రిల్స్ బయట నిలబెట్టి ఫోటో తీశారు. ఇది చంద్రబాబు శాడిస్టిక్ మనస్తత్వానికి నిదర్శనం. మా హయాంలో పీపుల్ ఫ్రెండ్లీ పోలీస్ స్టేషన్లు తీసుకొస్తే, వీళ్లు అవమానించే సంస్కృతిని తెచ్చారు" అని అన్నారు.ప్రభుత్వాలు శాశ్వతం కాదని చంద్రబాబు గుర్తుంచుకోవాలని జగన్ హెచ్చరించారు. "ఈరోజు మీరు ఏ తప్పుడు విత్తనాలు నాటుతున్నారో, అవే రేపు మహావృక్షాలై మిమ్మల్ని రెండింతలుగా చుట్టుకుంటాయి. ఈ కక్ష సాధింపు రాజకీయాలు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు తప్పవు" అని జగన్ హెచ్చరించారు. సమయం వేగంగా గడిచిపోతుందని, ఈ దుర్మార్గపు పాలనకు ప్రజలు త్వరలోనే చరమగీతం పాడతారని ఆయన వ్యాఖ్యానించారు."ఈ వెన్నుపోటు పార్టీ పాలనలో బాధితులే నిందితులుగా మారుతున్నారు. దాడికి గురైన వారిపైనే కేసులు పెడుతున్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిని అక్రమంగా అరెస్టు చేస్తున్నారు. దీనికి విరూపాక్షి ఉదంతమే ప్రబల ఉదాహరణ" అని జగన్ పేర్కొన్నారు. ఆగస్టు 1న చిప్పగిరి మండలం సంగాల గ్రామంలో తమ పార్టీ కార్యకర్త గిరి తనపై దాడి జరుగుతోందని, రక్షించమని రాత్రి 7:45 గంటలకు ఎమ్మెల్యే విరూపాక్షికి ఫోన్ చేసి, వీడియోలు పంపాడని జగన్ ఆధారాలను చూపుతూ వివరించారు. వెంటనే ఎమ్మెల్యే స్థానిక ఎస్సైకి 7:47 గంటలకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చినా పోలీసులు స్పందించలేదన్నారు. పైగా, కార్యకర్తను కాపాడటానికి వెళ్లిన ఎమ్మెల్యేపై దాడి చేశారని, ఆయన తమ్ముడి చేయి విరగ్గొట్టారని ఆరోపించారు.దాడికి గురైన విరూపాక్షి ఫిర్యాదును పోలీసులు తీసుకోకపోగా, అర్ధరాత్రి 2:45 గంటలకు వందల మంది పోలీసులు దొంగల్లా ఆయన ఇంటిపై పడి, తలుపులు, సీసీ కెమెరాలు ధ్వంసం చేసి, ఒక ఉగ్రవాదిని పట్టుకున్నట్లు అరెస్టు చేశారని జగన్ మండిపడ్డారు. గంటల వ్యవధిలోనే ఎమ్మెల్యేపై, ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు కలిపి మొత్తం 38 మందిపై మూడు వేర్వేరు అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టారని తెలిపారు. ఒకే వ్యక్తి పేరును ఎఫ్ఐఆర్‌లో రెండుసార్లు చేర్చడం చూస్తే, కేసు ఎంత కట్టుకథో అర్థమవుతోందన్నారు.ఈ ప్రభుత్వం బీసీ, మైనారిటీ వర్గాల నాయకత్వాన్ని అణిచివేసేందుకు కుట్ర చేస్తోందని జగన్ ఆరోపించారు. మాజీ మంత్రి అప్పలరాజు కుమారుడి బైక్ యాక్సిడెంట్‌ను హత్యాయత్నంగా చిత్రీకరించడం, మాజీ ఎమ్మెల్యే ముస్తఫాపై కిడ్నాప్ కేసు పెట్టడం, కారుమూరు సునీల్‌పై అక్రమ కేసులు బనాయించడం వంటివి ఇందులో భాగమేనని విమర్శించారు.

## 2028 నాటికి భారత్ మెచ్చిన రాజధానిగా అమరావతి

**మొదటిపేజీ తరువాయి -** తయారు కావాలని చంద్రబాబు ఆకాంక్షించారు.2047 నాటికి స్వర్ణాంధ్రగా ఏపీ తయారు కావాలని, ఆ శక్తి సామర్థ్యాలను ప్రజలే అందించాలని కోరారు. అమరావతి రాజధాని అభివృద్ధికి ప్రజలూ ఆలోచనలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. అమరావతి ఆర్థిక రాజధానిగా మారాలి. స్వాంతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిని ప్రజలంతా అందిపుచ్చుకోవాలన్నారు. సీడ్ యాక్సెస్ రహదారి, స్టీల్ బ్రిడ్జిలతో మొదటి మెట్టు ఎక్కామని చంద్రబాబు వెల్లడించారు. రాజధాని అమరావతికి రాజమార్గంగా చెబుతున్న సీడ్ యాక్సెస్ రహదారి ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. అమరావతి రవాణా వ్యవస్థకు వెన్నెముకగా నిలవనున్న ఈ-3 సీడ్ యాక్సెస్ రోడ్ రెండో దశను ముఖ్యమంత్రి చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. అమరావతి రవాణా వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే ఈ-3 సీడ్ యాక్సెస్ రోడ్ రెండో దశను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. రాజధాని కనెక్టివిటీని బలోపేతం చేసే లక్ష్యంతో మొత్తం రూ.1,519 కోట్ల భారీ వ్యయంతో 21.77 కిలోమీటర్ల పొడవున, 60 మీటర్ల వెడల్పుతో 9 లేన్ల రహదారిగా దీనిని రూపొందిస్తున్నారు. విజయవాడ-మంగళగిరి హైవేను అనుసంధానిస్తూ బకింగ్‌హామ్ కెనాల్‌పై 478 మీటర్ల పొడవునా నూతనంగా నిర్మించిన 4 వరుసల స్టీల్ బ్రిడ్జిని కూడా సీఎం ప్రారంభించారు. ఇది రాజధాని ప్రాంతానికి రాకపోకలను మరింత సులభతరం చేయనుంది.సీడ్ యాక్సెస్ రోడ్డుకు సమీపంలో అధికారులు, ఉద్యోగుల కోసం నిర్మించిన 9 టవర్లలోని 216 క్వార్టర్ల పనులన్నీ (ఇంటీరియర్స్ సహా) పూర్తయ్యాయి. అధికారులు వీటికి సంబంధించిన తాళాలను సీఎం చంద్రబాబు నాయుడికి అందజేయనున్నారు.

## ఎర్రకోట పేలుడికి ఏక్యూఐఎస్ కారణం

**మొదటిపేజీ తరువాయి -** (యూఎన్ఎస్సీ) అధికారికంగా పేర్కొంది. ఆగస్టు 10న విడుదలైన యూఎన్ఎస్సీ విశ్లేషణాత్మక సహాయ, ఆంక్షల పర్యవేక్షణ బృందం తన నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించింది.2025 నవంబర్ 10న రాత్రి 7 గంటల సమయంలో ఎర్రకోట సమీపంలో కదులుతున్న హ్యుందాయ్ ఐ20 కారులో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. కారును ఉమర్-ఎ-నబీ నడిపినట్లు దర్యాప్తులో గుర్తించారు. అతడే ఆత్మాహుతి దాడికి పాల్పడి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు.ఈ దాడిని తొలుత పాకిస్థాన్ కేంద్రంగా ఉన్న జైష్-ఎ-మొహమ్మద్ (జేఈఎం) అని అయి ఉంటుందని అనుమానించారు. ఓ సభ్య దేశం కూడా వరుస దాడులతో పాటు రెడ్‌ఫోర్ట్ పేలుడికి జేఈఎం కారణమని పేర్కొన్నట్లు యూఎన్ఎస్సీ నివేదిక తెలిపింది. తాజాగా ఏక్యూఐఎస్‌కు అధికారికంగా ఆపాదించడం ఈ కేసులో కీలక పరిణామంగా మారింది.2014లో ఏర్పాటైన ఏక్యూఐఎస్.. భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్‌లోని కొన్ని ప్రాంతాల్లో అల్‌ఖైదా కార్యకలాపాలను విస్తరించేందుకు ఏర్పడిన ప్రాంతీయ అనుబంధ సంస్థ. పెద్ద ముఠాల కంటే చిన్న చిన్న చెదురుమదురు సెల్‌లుగా పనిచేస్తూ లాజిస్టిక్స్, ఆర్థిక నెట్‌వర్క్‌లను అభివృద్ధి చేసుకుంటోందని యూఎన్ఎస్సీ నివేదిక పేర్కొంది.అల్‌ఖైదా, ఐఎస్ఐఎస్ అనుబంధ సంస్థల సామర్థ్యాలపై కూడా నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది. రసాయన, జీవ ఆయుధాలపై ఆసక్తి ఉన్నప్పటికీ వాటిని తయారు చేయడంలో సాంకేతిక సవాళు ఇప్పటికీ ఉన్నాయని తెలిపింది.

## భూకంపంతో కంపించిన లడఖ్

**మొదటిపేజీ తరువాయి -** దాదాపు 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం కేంద్రీకృతమై ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. ఒక్కసారిగా భూమి కంపించడంతో భయాందోళనకు గురైన ప్రజలు తమ ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు.ఈ ఘటనకు సంబంధించిన వివరాలను జాతీయ భూకంప విజ్ఞాన కేంద్రం సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' (ట్విట్టర్) ద్వారా వెల్లడించింది. భూకంపం వల్ల ఎక్కడా ఆస్తి నష్టం కానీ, ప్రాణ నష్టం కానీ జరిగినట్లు తమకు నివేదికలు అందలేదని ఆ ప్రకటనలో పేర్కొంది. సాధారణంగా భూకంపాలు భూ ఉపరితలం నుంచి 0 నుండి 700 కిలోమీటర్ల లోతు వరకు సంభవించే అవకాశం ఉందని యూఎస్‌జీఎస్ గణాంకాలను ఉటంకిస్తూ వివరించింది.

## పార్లమెంట్ చరిత్రలో కొత్త అధ్యాయం!




**మొదటిపేజీ తరువాయి -** కార్యకలాపాలు తొలిసారి 'వందేమాతరం'తో ప్రారంభమయ్యాయి. ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సహా సభ్యులంతా సభలో ఉండగా ఆరు చరణాల జాతీయ గీతాన్ని ఆలపించారు. 'వందేమాతరం' ఆలాపన పూర్తయ్యాక లోక్‌సభ నిరవధికంగా వాయిదా పడింది. రాజ్యసభ కూడా జాతీయ గేయంతోనే సమావేశాలను ముగించింది. దీంతో పార్లమెంట్ చరిత్రలో కొత్త అధ్యాయం నమోదైంది.'వందేమాతరం'కు చట్టబద్ధ రక్షణ కల్పించిన కొద్ది రోజులకే ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ గేయాన్ని ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం, పాడకుండా నిరోధించడం నేరంగా పరిగణించేలా కొత్త చట్టం తీసుకొచ్చారు.కేంద్ర హోంశాఖ జనవరి 28న 'వందేమాతరం' ఆలాపనపై మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్రపతి రాక, త్రివర్ణ పతాక ఆవిష్కరణ, గవర్నర్ల ప్రసంగాలు వంటి సందర్భాల్లో ఆరు చరణాలు ఆలపించాలని అందులో సూచించింది.అయితే వర్షాకాల సమావేశాలు మాత్రం తీవ్ర రాజకీయ వేడితో సాగాయి. జులై 20న సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి పలు అంశాలపై అధికార, విపక్షాల మధ్య వాగ్వాదాలు జరిగాయి. సభా కార్యక్రమాలు పలుసార్లు స్తంభించాయి.చివరి రోజు కూడా విపక్ష సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పార్లమెంట్ ప్రాంగణంలోని మకర ద్వారం వద్ద బీజేపీ, విపక్షాలు వేర్వేరుగా నిరసనలు చేపట్టాయి. ఈ గందరగోళం మధ్యే 'వందేమాతరం'తో సభ ప్రారంభం కావడం ఈ సమావేశాల చివరి రోజుకు ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది.

# కాంగ్రెస్ ఉన్నంత కాలం దేశంలో లౌకికవర్గాలకు మనుగడ



**మొదటిపేజీ తరువాయి -** చేశారు.బీఆర్ఎస్ హయాంలో గ్రూప్-1 నియామకాల ఊసే లేదని, ఒకసారి నియామకాలు చేపట్టినా పల్లీ, బఠానీల్లా ప్రశ్నపత్రాలు అమ్మారని సీఎం విమర్శించారు. డబ్బులున్న వాళ్లు ప్రశ్నపత్రాలు కొనుగోలు చేస్తారని, ప్రశ్నపత్రాలు కొనుగోలు చేసిన వారి నియామకానికి గతంలో కృషి చేశారని ఆరోపించారు. గత ప్రభుత్వం ఆర్ఎంపీ వైద్యుడిని పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడిని చేసిందని, తమ అనుయాయులను పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులను చేశారని ఆరోపించారు."కాంగ్రెస్ పార్టీ అంటే సెక్యులర్, కాంగ్రెస్‌కు హిందూ, ముస్లింలు రెండు కళ్లు లాంటి వారు. కాంగ్రెస్ పాలనలో మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్లు ఇచ్చాం. వెంటనే చాలామంది దీన్ని వ్యతిరేకిస్తూ మైనార్టీ రిజర్వేషన్లు అవసరంలేదని మాట్లాడారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేసి ఈ రిజర్వేషన్లు తీసేయాలని ప్రయత్నాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రిజర్వేషన్లు తీసుకొస్తే వాటిని రద్దు చేయడంలో నరేంద్ర మోదీ, అమిత్ షా విఫలమయ్యారు. అమిత్‌షా తెలంగాణలోని చేవెళ్లకు వచ్చి మాట్లాడారు. వారి పాలనలో మైనార్టీ రిజర్వేషన్లు తీసేస్తామని హామీ ఇచ్చారు. ధైర్యం ఉంటే తెలంగాణలో కాదు గుజరాత్‌లోని మైనార్టీ రిజర్వేషన్లు తీసేయండి మేం చూస్తావన్న సీఎం రేవంత్ రెడ్డి.కాంగ్రెస్ వచ్చాక పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేశామన్న రేవంత్ రెడ్డి, పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో విద్యావంతులను నియమించామని తెలిపారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా గ్రూప్-1 పోస్టుల భర్తీ చేపట్టామని, గ్రూప్-1 రద్దు చేయాలని సుప్రీంకోర్టు వరకు బీఆర్ఎస్ నేతలు వెళ్లారని ఆరోపించారు. సుప్రీంకోర్టులోనూ మంచి లాయర్‌ను పెట్టి గ్రూప్-1 నియామకాలు పూర్తి చేశామని, గ్రూప్ 2, 3, 4 పోస్టుల విషయంలోనూ కోర్టుల్లో పోరాడి ఉద్యోగాలు భర్తీ చేశామని వెల్లడించారు. హిందూ, ముస్లింలను వేర్వేరుగా చూడనని, రెండు కళ్లలా చూస్తానని స్పష్టం చేశారు. నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగం, రూ.3 కోట్ల ప్రోత్సాహకం ఇచ్చామని, క్రికెటర్ సిరాజ్‌కు ఉద్యోగం ఇవ్వడం అంత తేలిక కాదని, నిబంధనలు పక్కనపెట్టి సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం ఇచ్చామని గుర్తు చేశారు.

# హైడ్రా కమిషనర్‌పై హైకోర్టు ఆగ్రహం



**మొదటిపేజీ తరువాయి -** అండ్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై ధిక్కరణ చర్యలను సుమోటోగా స్వీకరించింది. ఆయనకు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేస్తూ, రెండు వారాల్లోగా వివరణ ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది.మేడ్చల్ జిల్లా, మల్కాజిగిరి మండలంలోని వాణి కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ పరిధిలో (సర్వే నెం. 194/1, 211) కోర్టు స్టే ఉన్నప్పటికీ కూల్చివేతలు చేపట్టారన్న ఆరోపణలపై జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా కలెక్టర్, మల్కాజిగిరి, తిరుమలగిరి తహసీల్దార్లు వ్యక్తిగతంగా కోర్టుకు హాజరయ్యారు. ఈ కూల్చివేతలకు రెవెన్యూ శాఖ ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని, తమ అనుమతి లేకుండానే మేడ్చల్ జిల్లాలో హైడ్రా దాదాపు 40 కూల్చివేతలు చేపట్టిందని కలెక్టర్ న్యాయస్థానానికి నివేదించారు.దీనిపై హైడ్రా తరఫు న్యాయవాది స్పందిస్తూ, రెవెన్యూ శాఖ సూచనల మేరకే జీఎల్ఆర్ నిబంధనల ప్రకారం ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకున్నామని వివరించారు. అయితే, సరైన రికార్డులను పరిశీలించకుండా ఏకపక్షంగా కూల్చివేతలు చేపట్టడం ఆమోదయోగ్యం కాదని ధర్మాసనం స్పష్టం చేసింది.హైడ్రా పరిధిలోని అన్ని జిల్లాల కలెక్టర్లు తమ వద్ద ఉన్న కోర్టు స్టే ఉత్తర్వుల వివరాలను తక్షణమే హైడ్రాకు తెలియజేయాలని న్యాయస్థానం ఆదేశించింది. ఈ విషయంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి తగిన మార్గదర్శకాలు జారీ చేయాలని సూచించింది. హైడ్రా ఏర్పాటుకు ముందు జారీ అయిన స్టే ఉత్తర్వులను సైతం ఆ సంస్థ పరిగణనలోకి తీసుకోవడం లేదని పలు ఫిర్యాదులు వస్తున్నాయని కోర్టు వ్యాఖ్యానించింది. అనంతరం తదుపరి విచారణను ఆగస్టు 27వ తేదీకి వాయిదా వేసింది.

# పెండింగ్ డి ఏ లను, పిఆర్సి ని వెంటనే ప్రకటించాలి



**తుర్కపల్లి ,ఆగస్టు 13 (వార్త వేకువ) :** పెండింగు డి ఏ లను, పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని పిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు భిక్షమయ్య అన్నారు. గురువారం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో దశలవారీగా చేస్తున్న పోరాటంలో భాగంగా తుర్కపల్లి మండలంలో పనిచేస్తున్నటు వంటి ఉపాధ్యాయులు తమ డిమాండ్ల పరిష్కారం కోసం తుర్కపల్లి తహసిల్దార్ రవికుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మూడేళ్ల క్రితం నియమించిన పి.ఆర్.సి కమిషన్ రిపోర్ట్ తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని అన్నారు. ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న ఏడు డీఏలను వెంటనే ప్రకటించాలని ,పాఠశాలల్లో అవసరం ఉన్న చోట సబ్జెక్టు ఉపాధ్యా యులను సర్దుబాటు చేయాలని కోరారు. పాఠశాలలు ప్రారంభమై మూడు నెలలు కావస్తున్న ఇంత వరకు విద్యార్థిని విద్యార్థులకు యూనిఫారాలు అందించలేదని అన్నారు. డిటిఎఫ్ జిల్లా నాయకులు సత్తయ్య మాట్లాడుతూ సిపిఎస్ ను రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు మధుకర్ మాట్లాడుతూ 2023 డిఎస్సి ఉపాధ్యా యుని ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో టి పి పీఎఫ్ సీనియర్ నాయకులు సురేష్ ,డిటిఎఫ్ మండల బాధ్యులు మహేష్, శ్రీశైలం, టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు డిఎస్ చారి ,శ్రీనివాస్ రెడ్డి, హరిత, మాధురి, నిర్మల, సుజాత, దశరథ ,విశ్వేశ్వరరావు, వీర జంగారెడ్డి, వేణుగోపాల్, తారకమ్మ, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



**తుర్కపల్లి ,ఆగస్టు 13 (వార్త వేకువ) :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జిల్లా అధ్యక్షుడు కొమ్మిరి శెట్టి నరసింహులు అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు గోనె కృష్ణ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా వివిధ కమిటీలను ఏర్పాటు చేసి నియామక పత్రాలను అందజేశారు. జిల్లా రైతు విభాగం జనరల్ సెక్రెటరీగా దత్తాయ పల్లి గ్రామానికి చెందిన పిట్టల శ్రీనివాసు, ఆలేరు ఎస్టీ సెల్ అధ్యక్షునిగా బిలియా నాయక్ తండాకు చెందిన గుగులోతు శ్రీకాంత్, బిలియా నాయక్ తండ గ్రామ అధ్యక్షుడిగా గుగులోతు చిన్న లను నియమించి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మలరామారం మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనాథ్ గౌడ్, మండల రైతు విభాగం అధ్యక్షుడు గుండెబోయిన కృష్ణమూర్తి, మండల పార్టీ జనరల్ సెక్రెటరీ గుండెబోయిన బాలకృష్ణ, నాయకులు పాల్గొన్నారు

# గుంతలమయంగా ఆర్ అండ్ బీ రోడ్డు... ప్రజానీకానికి నరక ప్రయాణం...

### జాతీయ ప్రధాన రోడ్డుపై ఉన్న గుంతలో కూర్చొని వినూత్న నిరసన తెలిపిన

### బీఆర్ఎస్ యువజన నాయకుడు గద్దల రామకృష్ణ



**భద్రాద్రి జిల్లా ఆగస్టు 13 (వార్త వేకువ) :** అశ్వాపురం మండల కేంద్రం నుంచి మొండికుంట వరకు ఉన్న ఆర్ అండ్ బీ, జాతీయ ప్రధాన రహదారి అధ్వానంగా మారడంతో వాహనదారులు, ప్రజానీకం గాని, తీవ్ర ఇబ్బందులు,ఎదుర్కొంటున్నారు. రహదారి పొడవునా పెద్దపెద్ద గుంతలు ఏర్పడి ప్రయాణం నరకప్రాయంగా మారింది. రాత్రివేళ గుంతలు కనిపించకపోవడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని గద్దల రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుపై ఏర్పడిన గుంతలు రోజురోజుకూ ప్రజానీకానికి వాహనాలపై ప్రయాణం చేస్తున్న వారికి ప్రమాదకరంగా మారుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆర్ అండ్ బి శాఖ పై శాపనార్థాలు పెడుతున్నారు.రోజు వేల సంఖ్యలో నడుస్తున్న వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో రహదారి దుస్థితిని అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు గద్దల రామకృష్ణ వినూత్న నిరసన చేపట్టారు. రోడ్డు మధ్యలో ఉన్న గుంతలో కూర్చొని నిరసన తెలిపారు. వెంటనే రహదారికి మరమ్మతులు చేపట్టి ప్రజలకు సురక్షిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజానీకం ప్రాణాలకు ముప్పుగా మారిన జాతీయ ప్రధాన రహదారిపై, సంబంధిత ఆర్ అండ్ బి శాఖ, అధికారులు తక్షణమే స్పందించి, ప్రధాన రోడ్డుపై ఉన్నటువంటి పెద్ద పెద్ద గుంతలను పూడ్చడంతో పాటు శాశ్వత ప్రాతిపదికన రహదారి మరమ్మతులు చేపట్టాలని గద్దల రామకృష్ణ అధికారులను కోరారు.

# నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న గ్రాఫ్ కాన్సెప్ట్ స్కూల్

### అనుమతి 7వ తరగతి వరకు నిర్వహణ 9వ తరగతి వరకు

### వివరణ కోరగా తరగతులు జరగట్లే అని బుకాయింపు




**బడంగ్పేట్ ఆగష్టు 13(వార్త వేకువ) :** బడంగ్పేట్ సర్కిల్లోని శ్రీ నిలయ టౌన్షిప్ లో గల గ్రాఫ్ కాన్సెప్ట్ స్కూల్ కు ఏడవ తరగతి వరకే అనుమతి ఉన్నప్పటికీ 9వ తరగతి వరకు తరగతులు నిర్వహిస్తున్నారు.నిబంధనలకు విరుద్ధంగా యదేచ్చగా పాఠశాల బోర్డు లోను 10వ తరగతి వరకు అంటూ ప్రకటన. పాఠ్యపుస్తకాలను అమ్ముతున్న స్పందించని విద్యాశాఖ అధికారులు. కాలనీకి సంబంధించిన స్థలాన్ని స్కూలు గ్రౌండ్ కు వాడుకుంటున్నట్టు కాలనీవాసుల ఆరోపణలు. ఈ అంశాలపై పాఠశాల ప్రిన్సిపల్ గారిని వివరణ కోరగా తొమ్మిదవ తరగతి వరకు తరగతులు జరగట్లేదని బుకాయింపు. పైగా పదవ తరగతి అనుమతి కొరకు దరఖాస్తు చేశామని తరగతులు నిర్వహిస్తామని మాట్లాడుతున్న వైనం. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పాఠశాలపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మరియు కాలనీ కి సంబంధించిన స్థలాన్ని వారి నుండి విముక్తి చేయాలని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు.

# విద్యార్థుల విద్య, భోజనం, వసతులపై ప్రత్యేక దృష్టి పాఠశాలలలో తనిఖీలు

### ఇకపై నియోజకవర్గంలోని హాస్టల్ పాఠశాలలను

### తనిఖీలు నిర్వహిస్తా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**భద్రాద్రి జిల్లా ఆగస్టు 13 (వార్త వేకువ) :** మణుగూరు మండలం కట్టు మల్లారం గ్రామ పంచాయతీ పరిధిలోని గన్నెబోయి నగుంపు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలనులో అకస్మిక తనిఖీలు చేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంక టేశ్వర్లు విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం, మెరుగైన వసతులు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగంలో అనేక సం స్కరణలు చేపడుతోందని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యా ర్థులకు అందుతున్న విద్యాబోధన, భోజనం, మౌలిక వసతులను పరిశీలించారు.విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడిన ఎమ్మెల్యే వారి చదువు ఎలా సాగుతోంది, ఉపాధ్యాయులు అందిస్తున్న బోధన ఎలా ఉంది, పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అనే విషయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, మెనూ, పరిశుభ్రత తదితర అంశాలపై ఉపాధ్యాయులు, సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, హాస్టళ్లలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు, అవసరమైన భవనాలు నిర్మించడం, నాణ్యమైన భోజనం అందించడం, విద్యార్థులకు అనుకూలమైన విద్యా వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుం టోందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిం చడం, మంచి మెనూ అమలు చేయడం, పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం, అవసరమైన సిబ్బందిని అందు బాటులో ఉంచడం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపు తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉపాధ్యాయులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. పాఠశాలకు అవసరమైన వసతులు, భవనాలు, మరమ్మతులు, ఇతర అభివృద్ధి పనులు లేదా బిల్లులకు సంబం ధించిన సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి నేరుగా తీసుకు రావాలని ఉపాధ్యాయులు, సిబ్బందికి సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, ప్రభుత్వ పాఠశా లల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, సురక్షితమైన వాతావరణం అందేలా తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు స్పష్టం చేశారు.పినపాక నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సమస్యలను తెలుసుకునేందుకు ఆకస్మిక తనిఖీలు కొనసాగి స్తామని, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు, ఎదు ర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సంబంధిత అధి కారులతో సమన్వయం చేస్తామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. తెలిపారు.ఈ కార్య క్రమంలో మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయ కులు, మండల ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు అనుమతి కోరుతూ అదనపు కలెక్టర్‌కు వినతి

### దళిత ప్రజా సంఘాల నాయుకులు

### గద్దల నాగేష్, రామకృష్ణ, కాల్వ సంసోను



**భద్రాద్రి జిల్లా ఆగస్టు13 (వార్త వేకువ) :** అశ్వాపురం మండల కేంద్రంలో జాతీయ రహదారి ప్రధాన సెంటర్లో, గతంలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహాన్ని రాత్రికి రాత్రే తొలగించడం అత్యంత విచారకరమని, వారు ఖండిస్తూ, ఈ సందర్భంగా దళిత ప్రజా సంఘాల నాయకులు, మాట్లాడుతూ ఇది దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని దళితలను మానసికంగా కుంగ తీయాలని, చూస్తున్న వారికి గుణపాఠం తప్పదని సంఘాల నాయకులు హెచ్చరించారు. ప్రధాన,సెంటర్లో, తొలగించిన ప్రదేశంలోనే, విగ్రహాన్ని ,తిరిగి,పూర్తి,గౌరవప్రతిపత్తులతో పునః స్థాపించ దానికి తక్షణమే, ప్రభుత్వ అధికారులు అనుమతులు ఇవ్వాలని కోరుతూ గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్, మరియు,అదనపు,జిల్లా,మేజిస్ట్రేట్ ,డి.వేణుగోపాల్ ను కలిసి, వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా దళిత సంఘాల, నాయ కులు మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాత విగ్రహాన్ని అక్రమంగా తొలగించి సుమారు నేటికి రెండు నెలలు, గడుస్తున్నా అధికారుల నుంచి స్పష్టమైన,హామీ,రాకపోవడం,శోచనీయమన్నారు.అంబేద్కర్ విగ్రహం దళిత, బహు జనుల ఆత్మగౌరవానికి మరియు సామాజిక న్యాయా నికి ప్రతీక అని పేర్కొన్నారు. విగ్రహ తొలగిం పును నిరసిస్తూ గతంలో...శాంతియుతంగా వివిధ రూపాల్లో ఆందోళనలు చేపట్టా మని ,ప్రజల, మనోభావాలను మరియు దళితుల ను గౌరవించి జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. విగ్రహ పునఃస్థాపనకు అవసరమైన అన్ని రకాల ప్రభుత్వ నిబంధనలను, అనుమతులను పాటించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. అధికారులు ఇకనైనా ఆలస్యం చేయకుండా సానుకూల నిర్ణయం తీసుకుని, సమస్య త్వరగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన జాయింట్ కలెక్టర్... ఈ అంశాన్ని సమగ్రంగా పరిశీలించి చట్టపరంగా, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గద్దల నాగేశ్వర రావు, బీ ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు గద్దల రామకృష్ణ, మాలభద్రాచలం పట్టణంలోని దళిత ప్రజాసంఘాల నాయకులు, గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో, భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ను మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ అసంపూర్తిగా మిగిలిపోయినటువంటి దళితులకు, సంబంధించి నటువంటి కమ్యూనిటీ హాల్, కి, పనులు పూర్తి చేయాలని వారు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,కి వినతి పత్రం ద్వారా తెలియ జేయడం జరిగింది. ఈ సందర్భంగా, స్పందించిన, ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం,వెంకట్రావు, వారితో మాట్లా డుతూ, సగం నిర్మాణం పనులలో ఆగిపోయిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ కి సంబంధిత శాఖ అధి కారులతో మాట్లాడి సుమారు 50 లక్షల, రూపాయలు మంజూరు చేయించి వెంటనే మిగిలిన పనులను చేపించే బాధ్యత తీసుకుంటానని ఎమ్మెల్యే దళిత సంఘాల నాయకులకు భరోసా కల్పించారు.ఈ సందర్భంగా దళిత ప్రజా సంఘాల నాయకులు విలేకరులతో మాట్లాడుతూ, ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా కృత జ్ఞతలు, తెలుపుతూ, కొన్ని సంవత్సరాల నుండి అసంపూర్తిగా నిలిచిపోయిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ కి నిర్మాణ పనులు చేపట్టడానికి ఎమ్మెల్యే, డాక్టర్ తెల్లం వెంకట్రావు, తక్షణమే స్పందించి ముందుకు, రావడం,చాలా,అభినందనీయమని భరోసా కల్పించడంలో చాలా ఆనందంగా ఉందని, వారు అన్నారు. భద్రాచలం నియోజకవర్గం లో డాక్టర్ తెల్లం వెంకట్రావు.... ఎమ్మెల్యే.... లాంటి.... మన సున్న.... మా.. దొర... అందరివాడు.. మా దళిత కులాలకు దొరకడం అదృష్టంగా భావిస్తు న్నామని వారు, హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్నం రామకాంత్ కొనిశెట్టి కృష్ణమూర్తి, దళిత ప్రజా సంఘాల నాయకులు, చేగుంట శ్రీనివాస్, జెట్టి రాము, రాజబాబు, కృష్ణార్జున్ రావు, రమేష్, అలవాల రాజా, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్వే నెంబర్ 255/1 లో గల మాదిగల భూములు మాదిగలకే కేటాయించాలి


### ఎల్బీనగర్ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి




**రంగారెడ్డి జిల్లా, హయత్ నగర్ ఆగస్టు 13 (వార్త వేకువ) :** మండల పరిధిలోని హన్మగల్ హయత్ నగర్ ముదిరాజ్ కాలనీ అనుకోని ఉన్న సర్వే నెంబర్255/1 లో మొత్తం 74 ఎకరాల 37 గుంటల స్థలం ఉంది.అందులో రైతులు 56 ఎకరాల భూమిని వారి అవసరాలకు విక్రయించడం జరిగింది. ఇందులో మిగతా 18 ఎకరాల భూమి కొంతమంది కొంతభాగం రైతులు సాగు చేస్తుండగా కొంతభాగం రైతులు తమ అవసరాల కోసం విక్రయించారు. ప్రస్తుతం స్థలం ఖాళీగా కనిపించడంతో ప్రభుత్వం లాక్కోవడానికి ప్రయత్నిస్తుందన్న నేపద్యంలో పలువురు రైతులు మరియు కొనుగోలుదారులు కొన్ని రోజుల క్రితం సుధీర్ రెడ్డి గారిని కలవడం జరిగింది.దానిలో భాగంగా సుధీర్ రెడ్డి గారు ఈరోజు అట్టి ప్రదేశానికి చేరుకొని బాధిత రైతులు మరియు కొనుగోలుదారులతో మాట్లాడడం జరిగింది.ఇట్టి ప్రభుత్వంతో కొట్లాడైన సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.గత బారాస పార్టీ ప్రభుత్వ హయంలో ఇట్టి రైతుల విషయంలో ప్రభుత్వంచే మాట్లాడి తగు న్యాయం చేయడం జరిగింది అని గుర్తు చేశారు.ప్రస్తుతం రైతులకు ఎలాంటి చట్టపరమైన హక్కులు లేకుండా ఇట్టి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది అని అన్నారు.పేదల హక్కులను పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత అని,బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని సుధీర్ రెడ్డి గారు స్పష్టం చేశారు.ఇట్టి కార్యక్రమంలో హయత్ నగర్ భారస పార్టీ అధ్యక్షులు చెన్నగౌని శ్రీధర్ గౌడ్,మల్లీశ్వరి రెడ్డి, ప్రదీప్, మధు, ఇంద్రకరణ్, మల్లేష్ రైతులు నగేష్, స్కైలాబ్, శ్రీరాములు, శ్యామ్, ప్రవీణ్, గంగాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో హౌసింగ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





**భద్రాద్రి జిల్లా ఆగస్టు 13 (వార్త వేకువ) :** పినపాక నియోజక వర్గంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి మరియు నూతన కేటాయింపులపై మణుగూరు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యా లయంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హౌసింగ్ శాఖ అధికారులను పలు అంశాలపై,వివరాలు, అడిగి, తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణం, లబ్ధిదారుల ఎంపిక, సమస్యల పరిష్కారం, నిధుల విడుదల వంటి అంశాలపై సమగ్ర నివేదికను వెంటనే సమర్పించాలని ఆయన స్పష్టం చేశారు.మొదటి విడతలో పినపాక నియోజకవర్గంలోని ఏడు మండలాలకు మంజూరైన 4,500 ఇందిరమ్మ ఇళ్లలో ఇప్పటివరకు ఎన్ని ఇళ్ల నిర్మాణాలు, ప్రారంభ మయ్యాయో మండలాల వారీగా వివరాలు అందించాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు. అలాగే బేస్‌మెంట్, రూఫ్ లెవల్, పూర్తి స్థాయి నిర్మాణ దశకు చేరుకున్న ఇళ్ల సంఖ్యను స్పష్టంగా తెలియ జేయాలని సూచించారు.రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల కేటాయిం పులపై కూడా ఆయన ఆరా తీశారు.నియోజకవర్గానికి మంజూరైన మొత్తం ఇళ్ల సంఖ్యతో పాటు ప్రతి మండలానికి కేటాయించిన వివరాలను సమర్పించాలని చెప్పారు. గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో ఇప్పటివరకు గుర్తించిన కుటుంబాల సమగ్ర నివేదిక వెల్లడించాలని ఆదేశించారు. అర్హత కలిగిన ఒక్క పేద కుటుంబం కూడా మిగిలిపోకుండా క్షేత్రస్థాయి సర్వే పూర్తిగా జరిగిందా లేదా అనే విషయాన్ని స్పష్టంగా తెలియ జేయాలని ఎమ్మెల్యే సూచించారు. అలాగే స్థలం, పట్టా, భూ సమస్యల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న లబ్ధిదారుల వివరాలు మండలాల వారీగా ఇవ్వాలని, వాటి పరిష్కారానికి తీసు కుంటున్న చర్యలను వివరించాలని ఆయన కోరారు.ఇళ్ల నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారుల సమస్యలు ఏమిటి, వారికి సహాయం అందించేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలు ఏమిటి అనే అంశాలపై కూడా సమీక్షలో చర్చ జరిగింది. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం సకాలంలో అందుతోందా లేదా, ఏమైనా పెండింగ్ చెల్లింపులు ఉన్నాయా అనే విషయాన్ని కూడా పరిశీలించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఎస్టీ కోటా కింద అదనంగా మంజూరైన 1,000 ఇళ్ల నిర్మాణ పురోగతిపై కూడా ఆయన వివరాలు అడిగారు. నిర్మాణ సామగ్రి ధరలు, కూలీల కొరత లేదా ఇతర స్థానిక సమస్యల కారణంగా ఎక్కడైనా ఆలస్యం జరుగుతోందా అనే అంశాన్ని కూడా స్పష్టంగా తెలియజేయాలని సూచించారు.ప్రతి మండలానికి నిర్దేశించిన లక్ష్యాన్ని నిర్ణీత గడువులో పూర్తి చేయడానికి హౌసింగ్ శాఖ రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను సమర్పించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటిస్తూ నిజమైన పేదలకు మాత్రమే ఇళ్లు అందేలా పర్యవేక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆయన సూచించారు.గ్రామాల వారీగా ఇందిరమ్మ ఇళ్ల పురోగతి నివేదికను ప్రతి వారం క్యాంప్ కార్యాలయానికి సమర్పించాలని ఎమ్మెల్యే పాయం, స్పష్టం చేశారు. ఇప్పటికే మంజూరైన ఇళ్లను వేగంగా పూర్తి చేయడంతో పాటు రెండో విడత ఇళ్ల నిర్మాణాలను సమాంతరంగా ప్రారంభిం చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పినపాక నియోజక వర్గంలో అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇల్లు అందించేందుకు ఇంకా ఎన్ని ఇళ్లు అవసరమో అంచనా వేసి ప్రభు త్వానికి నివేదిక పంపాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, "ఇంది రమ్మ ఇల్లు పేద కుటుంబానికి కేవలం ఒక పథకం మాత్రమే కాదు, అది వారి సొంతింటి కల. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం, హౌసింగ్ శాఖ అధికారులతో మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి కుటుం బానికి న్యాయం జరిగేలా అధికారులు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలి. మంజూరైన ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత గడువులో పూర్తి చేయడం అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలి" అని స్పష్టం చేశారు.

# కొత్త కోర్సులకు అనుగుణంగా విద్యార్థులలో మార్పు రావాలి




**మహేశ్వరం నియోజకవర్గం ఆగస్టు 13 (వార్త వేకువ) :** మీర్పేట్ లోని తీగల కృష్ణారెడ్డి ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్లో జరిగిన టీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఓరియంటేషన్ డే కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల చైర్మన్ మహేశ్వరం మాజీ శాసనసభ్యులు శ్రీ తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ కొత్తగా వచ్చిన విద్యార్థులంతా ఇంటర్ పూర్తవగానే ఇంజనీరింగ్ చేయటం సామాన్యమైన విషయం కాదు ప్రస్తుత కాలానికి అనుగుణంగా కొత్త కోర్సులపై విద్యార్థులకు అవగాహన పెంచుకొని ప్రస్తుతం నడుస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో పోటీపడేలాగా విద్యార్థులు ముందుకు సాగాలని తీగల కృష్ణారెడ్డి కోరారు.విద్యార్థిని విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ మంచి స్నేహితంతో మీ తల్లిదండ్రులకు కళాశాలకు పేరు తీసుకురావాలని ఈ కళాశాల ఏర్పాటు చేసి 25 సంవత్సరాలు పూర్తి చేసి ఇప్పటికే అనేక మంది మంచి ఉన్నత స్థాయిలో స్థిరపడడం జరిగినది ఇంజనీరింగ్ పూర్తి అవగానే ఉద్యోగం తో పరిశోధన రంగాలపై కూడా పట్టు సాధిస్తే దేశ విదేశాల్లో కూడా మంచి అవకాశాలు వస్తున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ హరినాథ్ రెడ్డి ట్రెజరర్ అమర్నాథ్ రెడ్డిప్రిన్సిపల్స్ రామస్వామి రెడ్డి మురళీమోహన్ హెచ్ వో డి లు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నిందితులతో ఫొటోలు దిగుతూ నీతులు చెబుతారా ఎస్వీ మోహన్ రెడ్డి

**టీడీపీ నేతలు నాగరాజు యాదవ్, మన్సూర్ అలీఖాన్**



**కర్నూలు :** కర్నూలులో మైనార్టీల మధ్య గొడవలు సృష్టిస్తూ హత్య రాజకీయాలను ప్రోత్సహించేందుకు వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నారని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మన్సూర్ అలీఖాన్ ఆరోపించారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి నిర్వహించిన ప్రెస్‌మీట్‌కు స్పందిస్తూ గురువారం మౌర్య ఇన్‌లోని మంత్రి టీజీ భరత్ కార్యాలయంలో వారు మీడియా సమావేశం నిర్వహించారు. టీడీపీ నాయకుడు ఇంతియాజ్‌ను పక్కా ప్రణాళికతోనే హత్య చేశారని వారు ఆరోపించారు. అయితే ఈ హత్య కేసులో నిందితులుగా ఉన్న వ్యక్తులు ఎన్నికలకు ముందు మంత్రి టీజీ భరత్‌తో దిగిన ఫొటోలను బయటపెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. గతంలో వారు టీజీ భరత్ దగ్గర ఉన్నప్పటికీ వారి ప్రవర్తన నచ్చక గత ఎన్నికలకు ముందే వారిని దూరం పెట్టారని గుర్తు చేశారు. తాము బహిష్కరించిన వారిని వైసీపీ నేతలు చేరదీసి హత్యా రాజకీయాలు చేసేలా ప్రోత్సహిస్తున్నారన్నారు. ఇంతియాజ్ హత్య కేసులో 1, 2, 3గా ఉన్న ముగ్గురు నిందితులు ప్రస్తుతం వైఎస్ఆర్‌సీపీలోనే కొనసాగుతున్నారని, వారు ఎస్వీ మోహన్ రెడ్డితో కలిసి దిగిన ఫొటోలు తమ వద్ద ఉన్నాయని చూపించారు. ఒకవైపు నీతులు చెబుతూ మరోవైపు హత్య కేసులో నిందితులతో కలిసి ఫొటోలు దిగడంపై ఎస్వీ మోహన్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. బర్త్‌డే పార్టీలకు వెళ్లి కత్తులు ప్రదర్శిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఇంతియాజ్ హత్య కేసులో నిందితులతో కలిసి దిగిన ఫొటోలపై ఎస్వీ మోహన్ రెడ్డి వివరణ ఇవ్వాలని ప్రశ్నించారు. ఈ వాస్తవాలను పక్కన పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఎస్వీ మోహన్ రెడ్డి కొత్త డ్రామాకు తెరలేపారని వారు విమర్శించారు. కర్నూలు నగరంలో శాంతిభద్రతలు ప్రశాంతంగా ఉండాలంటే వైసీపీ నాయకుల వద్ద ఉన్న రౌడీషీటర్లను పోలీసులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం మైనార్టీల మధ్య చిచ్చు పెట్టడం, హత్య రాజకీయాలను ప్రోత్సహించడం మానుకోవాలని వైసీపీ నాయకులకు హితవు పలికారు. ఈ సమావేశంలో నగర అధ్యక్షుడు కొరకంచి రవి, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ ముంతాజ్, రాజు, మైనారిటీ నాయకులు మెహబూబ్ ఖాన్, ఇబ్రహీం, మెహబూబ్, రబ్బానీ, తదితరులు పాల్గొన్నారు.

# నీటి సరఫరా మరింత మెరుగుపరచాలి

**నీటి శుద్ధి కేంద్రంలో యంత్రాల మరమ్మత్తులు చేపట్టండి**

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**కర్నూలు :** నగరంలో తాగునీటి సరఫరా మరింత మెరుగుపరచాలని, విస్తరిత కాలనీల్లో ఫిర్యాదులను తగ్గించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన అశోక్ నగర్‌లోని నీటి శుద్ధి కేంద్రం (పంప్‌హౌస్)లో రా వాటర్ పంప్స్, హై లిఫ్ట్ పంప్స్, కెమికల్ డోసింగ్ పంప్స్, ఫ్లాష్ మిక్సర్, ఫ్లాక్యులేటర్, క్లారిఫయర్, ఫిల్టర్ పంప్స్, క్లోరినేషన్ సిస్టమ్, వాటర్ క్వాలిటీ సెన్సర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర ప్రజలకు నిరంతరాయంగా, నాణ్యమైన తాగునీటిని అందించేందుకు నీటి శుద్ధి కేంద్రంలోని అన్ని యంత్రాలు పూర్తి సామర్థ్యంతో పనిచేసేలా చూడాలన్నారు. మరమ్మతులు అవసరమైన యంత్రాలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని, తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తుతున్న పరికరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నీటి శుద్ధి ప్రక్రియలో ఎక్కడా లోపాలు లేకుండా నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులను ఆదేశించారు. నీటి సరఫరాలో అంతరాయాలు ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, పంపింగ్, శుద్ధి, సరఫరా వ్యవస్థలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. విస్తరిత కాలనీల్లో నీటి సరఫరాకు సంబంధించి ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను పరిశీలించి, వాటికి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. అవసరమైన ప్రాంతాల్లో నీటి సరఫరా సమయాలను సమీక్షించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, డిఈఈ నరేష్, ఏఈలు జనార్ధన్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రసూతి మరణాలు జరగకూడదు

**ఆశా, ఏఎన్ఎంలు గర్భిణీలకు అందుబాటులో ఉండాలి**

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



**కర్నూలు :** జిల్లాలో ప్రసూతి మరణాలు సంభవించకుండా ప్రతి గర్భిణీకి సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రసూతి మరణాలపై సంబంధిత వైద్యాధికారులు, సిబ్బంది, ఐసిడిఎస్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏప్రిల్ 2026 నుండి జూన్ 2026 వరకు చోటు చేసుకున్న 4 మాతృమరణాలకు సంబంధించి నివేదికలను పరిశీలిస్తూ ప్రతి కేసులో ఏమి జరిగింది, మరణానికి దారితీసిన కారణాలు ఏమిటి అనే అంశాలను కలెక్టర్ సంబంధిత వైద్య అధికారులు, ఏఎన్ఎమ్ లను ఆరా తీశారు.. రికార్డులను పరిశీలించి బిపి, హిమోగ్లోబిన్, బరువు తదితర అంశాలతో పాటు గర్భవతులుగా రిజిస్టర్ అయినప్పటి నుండి అంగన్వాడి వర్కర్లు, ఏఎన్ఎమ్ లు, మెడికల్ ఆఫీసర్ లు ఏ విధమైన చికిత్స అందించారు అని కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు..ఆశా కార్యకర్తలు,ఏఎన్ఎంల పాత్ర చాలా ముఖ్యమైనదన్నారు. గర్భిణీ మహిళలు ఎప్పుడైనా, ఏ సమయంలోనైనా తమ ఆరోగ్య సమస్యలను ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలకు ఫోన్ చేసి చెప్పగలిగేంత స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించాలన్నారు. జిల్లాలో హైరిస్క్ కేసులను గుర్తించి, వారికి సకాలంలో వైద్య సేవలు అందేలా ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. బాల్యవివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉన్నందున జిల్లాలో బాల్యవివాహాల నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడి ని ఆదేశించారు. బాల్యవివాహాల నివారణపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాల్యవివాహాలకు పాల్పడే వారిపై పోలీసు కేసులు నమోదు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మాతృ మరణాల నివారణకు గాను ఇప్పటివరకు జరిగిన ప్రతి కేసును అధ్యయనం చేసి ఏమి జరిగింది, ఏ చర్యలు తీసుకున్నారు, ఇంకా తీసుకోవాల్సిన చర్యలు ఏమిటి అనే విషయాలను పరిశీలించి మాతృ మరణాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు... ఆసుపత్రిలో చేరిన గర్భిణీ పేషెంట్లను నిరంతరం పర్యవేక్షించాల్సిన బాధ్యత ఆసుపత్రి వైద్య సిబ్బందిపై ఉందని, పేషెంట్ల కదలికలు మరియు ఆరోగ్య పరిస్థితిపై తగిన నిఘా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం లేదా పర్యవేక్షణ లోపాలు ఉంటే సంబంధిత సిబ్బందికి నోటీసులు జారీ చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు.. గర్భిణీ స్త్రీలకు క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించి, వారు ఆరోగ్యంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డీఎంహెచ్వో డా.కామేశ్వర ప్రసాద్, డి సి హెచ్ ఎస్ డా.జాఫ్రుల్లా, ఐసిడిఎస్ పిడి విజయ, వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రూపు విద్యుత్ సర్వీసుల కోసం వినూత్న సదుపాయం

**ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్**

**ఒకే క్లిక్‌తో అన్ని సర్వీసుల విద్యుత్ బిల్లుల చెల్లింపు**

**కర్నూలు :** గ్రూపు విద్యుత్ సర్వీసుల వినియోగదారుల సౌకర్యార్థం ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఎస్పీడీసీఎల్) మరో వినూత్న సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిందని సంస్థ చైర్మన్ ఉ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి గురువారం ఒక ప్రకటనలో శతెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా విద్యుత్ వినియోగ దారులకు మెరుగైన సేవలందించడంలో భాగంగా ఏపీఎస్పీడీసీఎల్ వెబ్ సైట్ ద్వారా ఒకే క్లిక్‌తో ఒక వినియోగదారుడికి చెందిన పలు విద్యుత్ సర్వీసుల బిల్లులను ఒకేసారి చెల్లించే విధానాన్ని రూపొందించినట్లు వెల్లడించారు. రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థల్లో మొదటగా ఏపీఎస్పీడీసీఎల్ లో ఈ విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని తెలియజేశారు. ఇప్పటివరకు ఒకే వినియోగదారుడి పేరుతో ఉన్న పలు విద్యుత్ సర్వీసులకు సంబంధించిన బిల్లులను చెల్లించేందుకు ప్రతి సర్వీసును విడివిడిగా ఎంపిక చేయాల్సి వచ్చేదని తెలిపారు. దీంతో బిల్లుల చెల్లింపునకు ఎక్కువ సమయం పట్టడంతో పాటు ప్రక్రియ కొంత క్లిష్టంగా ఉండేదన్నారు. వినియోగదారుల సమయాన్ని ఆదా చేయడంతో పాటు చెల్లింపు ప్రక్రియను మరింత సులభతరం చేయాలనే ఉద్దేశంతో ఈ కొత్త విధానాన్ని రూపొందించినట్లు తెలియజేశారు. ఈ సదుపాయం ద్వారా తిరుమల తిరుపతి దేవస్థానములు (టీటీడీ), మొబైల్ టవర్లు, పాల పరిశ్రమలు తదితర గ్రూపు విద్యుత్ సర్వీసుల వినియోగదారులు తమకు సంబంధించిన అన్ని విద్యుత్ సర్వీసులను ఒకే లాగిన్‌లో నమోదు చేసుకోవచ్చని, అవసరమైన సర్వీసులను ఎంపిక చేసుకుని వాటికి సంబంధించిన బిల్లులను ఒకేసారి చెల్లించే అవకాశం ఉంటుందని తెలిపారు. దీంతో గ్రూపు సర్వీసుల బిల్లుల చెల్లింపు ప్రక్రియ మరింత వేగవంతంగా, సులభంగా, పారదర్శకంగా ఉంటుందని వివరించారు. వినియోగదారులకు మెరుగైన, వేగవంతమైన సేవలు అందించడంతో పాటు డిజిటల్ సేవలను మరింత విస్తృతం చేయడమే లక్ష్యంగా ఏపీఎస్పీడీసీఎల్ పలు వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోందని శివశంకర్ లోతేటి తెలిపారు. ఇందులో భాగంగానే గ్రూపు విద్యుత్ వినియోగదారుల కోసం ఈ సదుపాయాన్ని అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు డిజిటల్ చెల్లింపు విధానాలను సద్వినియోగం చేసుకోవాలని, విద్యుత్ బిల్లులను సకాలంలో చెల్లించి ఏపీఎస్పీడీసీఎల్‌కు సహకరించాలని ఆయన ఆ ప్రకటనలో సూచించారు.



# రోడ్డు వెడల్పు పనుల్లో ఇండ్లు కోల్పోయిన వారికి ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలి

**సిపిఐ డిమాండ్**





**కర్నూలు :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో ఈరోజు 13వ వార్డు నందు ఏడవ రోజు పాదయాత్ర కొనసాగినది కేఈ మాదన్న నగర్లో ప్రారంభమైన పాదయాత్ర బంగారు పేట ఫిషర్స్ కాంపౌండ్ ఆర్ఎస్ రోడ్డు మీదుగా గిప్సన్ కాలనీ చందనా బ్రదర్స్ ఏరియా గాంధీనగర్ రాజహార రాజ్ విహార్ సెంటర్ మీదుగా ఎల్ఐసి ఆఫీస్ మరియు శ్రీరామ్ టాకీస్ దగ్గర ముగించడం జరిగినది ఈ కార్యక్రమంకి అధ్యక్షులుగా ఎం బీసన్న అధ్యక్షా నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప సీనియర్ నాయకులు మనోహర్ మాణిక్యం ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడుతూ బంగారు పేట చేయి మాదన్న నగర్ ఫిషర్స్ కాంపౌండ్ ఏరియాలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని నిదానంగా రోడ్డు విస్తరణలో భాగంగా ఇల్లు కోల్పోయిన మేలు షికారి వాళ్లకు వేరే ప్రాంతంలో ఇల్లు కోల్పోయిన వారికి రెండు స్థలము ఇవ్వాలని ఆ స్థలంలో ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు డబ్బులు ఇవ్వాలని రోజు రోజు పెరిగిపోతున్న నిత్యాస వస్తువుల ధర నియంత్రించాలని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని 2014 ముందు నిరుద్యోగ యువతకు హామీ ఇచ్చిన నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కాదు కదా ఈ 12 ఏళ్ల కాలంలో రెండు కోట్ల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని ఉన్న ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే దాంట్లో బిజీగా ఉన్నారని దేశం ఆర్థికంగా పూర్తిగా జిల్లా బిల్లా అయితే చితికిపోయి ఉంటే పొదుపు చేయాలని పిలిపించిన మోడీ మాత్రం విదేశీ పర్యటనలో పర్యటనలకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని సభలకు సమావేశాలకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ పొదుపు మంత్రం జపించడం అది ఒక నరేంద్ర మోడీకే చెల్లును కావున ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలంటే ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నీ భర్తీ చేసుకోవాలి అంటే నరేంద్ర మోడీ పాలన పోవాలి మంచి పరిపాలన రావాలి . కావున దేశంలోనే ప్రజలందరూ కూడా మార్పునకు సిద్ధం కావాలి అని వారన్నారు 2014లో 450 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్ నేడు ఒక వెయ్యి 50 రూపాయలకు చేరుకున్నదని 2014 కి ముందు 55 రూపాయలు ఉన్న డాలర్ విలువ నేడు 96 రూపాయలకు చేరుకున్నదని మరి మన రూపాయి విలువ పెరిగినట్టున తగ్గినట్టున ఒక పారి ప్రజలు ఆలోచన చేయాలని రాష్ట్రంలోని కూటమి పాలన సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తామని ఎన్నికల ముందర హామీ ఇచ్చారు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు స్థలము ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షలు 18 సంవత్సరాలు నుండి 55 సంవత్సరాల లోపు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళలకు నెలకు 1500 రూపాయలు ఇస్తామని సూపర్ హామీ ఇచ్చారు ఇప్పటిదాకా రెండు సెంట స్థలము గాని 1500 రూపాయల ఎక్కడ ఇచ్చారో ఒకసారి కూటమి పాలకులు చెప్పాలి సూపర్ సిక్స్ పథకాలు సూపర్ సక్సెస్ సభలు పెట్టుకొని లక్షల రూపాయలు ప్రజాధనాన్ని వృధా చేశారు తప్ప ఈ పథకాలు ఎక్కడ అమలు అయినాయా చెప్పాలి అని వారు డిమాండ్ చేశారు ఈ పాదయాత్ర కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి నగర సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు శ్రీ మహేష్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి పి శ్రావణి రెడ్డీ జిల్లా అధ్యక్షురాలు ఎస్ గిడ్డమ్మ అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కే శ్రీనివాసులు నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు భద్ర కుమార్ సురేష్ నల్లన్న అన్వర్ భాష ఈశ్వర్ అశోకు మహిళా సమాఖ్య నాయకులు ధనలక్ష్మి సుధాదేవి పావని మునెమ్మ అంజనమ్మ మద్దమ్మ బేబిఅక్క రాణి తదితరులు పాదయాత్రలు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కర్నూలులో జగనన్న రాకతో కిక్కిరిసిన బళ్లారి చౌరస్తా..!



**కర్నూలు :** వైయస్ జగన్ గారిని చూసేందుకు వచ్చిన జనానికి చెన్నమ్మ సర్కిల్‌లో ప్లేస్ సరిపోలేదు. జగనన్న అభిమానగణంతో బళ్లారి చౌరస్తా నిమిషాల పాటు స్తంభించిపోయింది. జన ప్రభంజనాన్ని చూసి.. నోరెళ్లబెడుతున్న పోలీసులు, కూటమి నేతలు. రాయలసీమలో పోటెత్తిన జన సునామీ. కర్నూలులో అడుగడుగునా అడ్డంకులు.. ఆంక్షలు. మీరు దారులు మూయవచ్చు. బారికేడ్లు పెట్టి అడ్డుకోవచ్చు. కానీ వైయస్ జగన్ గారిపై ప్రజలకు ఉన్న ప్రేమను అడ్డుకోగలరా? ప్రజాభిమానానికి ఆంక్షలు పనిచేయవన్నది గుర్తు పెట్టుకోండి! కర్నూలు గుత్తి పెట్రోల్ బంక్ వద్ద ప్రవాహంలా జగనన్న కోసం కదిలొచ్చిన జనసందోహం. అందరికీ అభివాదం చేస్తూ ముందుకు వెళు_న్న వైయస్ జగన్. ప్రజాభిమానానికి బారికేడ్లు వేయగలరా చంద్రబాబు ?కర్నూలులో మాజీ సీఎం వైయస్ జగన్ గారిని చూడటానికి భారీగా తరలివచ్చిన ప్రజలు!. కర్నూలు జిల్లాలో దారిపొడవునా వైయస్ జగన్ గారికి జననీరాజనాలు!.

# కంబాలపాడు బీసీ బాలుర హాస్టల్ ను పరిశీలించిన ఏపీ ఈడబ్ల్యూఐడిసి రాష్ట్ర డైరెక్టర్ జి.నాగముని



**కృష్ణగిరి :** క్రిష్ణగిరి మండలం కంబాలపాడు గ్రామంలో ఉన్న బీసీ బాయ్స్ హాస్టల్ ను ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాక్టర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ జి.నాగముని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ ఈడబ్ల్యూఐడిసి రాష్ట్ర డైరెక్టర్ జీ.నాగముని హాస్టల్లోని, వంటగదిని, రీడింగ్ గదిని, స్లీపింగ్ గదిని, టాయిలెట్స్ ను, పరిసరాలను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. హాస్టల్ వార్డెన్, హాస్టల్ సిబ్బంది పిల్లలకు ఎటువంటి లోటు లేకుండా, తమ సొంత పిల్లలుగా చూసుకోవాలని కోరారు. ఆయన హాస్టల్ విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి, సెల్ ఫోన్ లకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చెప్పే మంచి మాటలు విని తమ భవిష్యత్తుకు పూల బాటలు వేసి, ఉన్నత ఉద్యోగాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ వృత్తి విద్యా జూనియర్ కళాశాలలో స్వామి వివేకానంద యువజనోత్సవం



**కర్నూలు :** ప్రభుత్వ వృత్తి విద్యా జూనియర్ కళాశాలలో స్వామి వివేకానంద యువజనోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్వామి వివేకానందుడు యువతకు ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, దేశభక్తి, సేవాభావం వంటి గొప్ప విలువలను అందించిన మహనీయుడని ప్రిన్సిపాల్ మరియు డాక్టర్ ఎస్. నాగస్వామి నాయిక్ తెలిపారు. విద్యార్థులు వివేకానందుడిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత ఆశయాలను ఏర్పరచుకొని, పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. యువత దేశానికి వెన్నెముక వంటిదని, ప్రతి విద్యార్థి తన ప్రతిభను దేశ అభివృద్ధికి ఉపయోగించి దేశ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అలాగే 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా కళాశాల భవనంపై లిజాతీయ జెండా (మువ్వన్నెల జెండా)లిను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం డాక్టర్ ఎస్. నాగస్వామి నాయిక్ గారి ఆధ్వర్యంలో నిర్వహించబడగా, సిబ్బంది మల్లికార్జున, విజయశేఖర్, రామకృష్ణ, సోమేశ్, ఉల్గోజి రావు, సారధి పటేల్, చిన్న మల్లేష్, సుజాత, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# రగ్బీ క్రీడా అభివృద్ధిపై స్పందించిన స్పోర్ట్స్ అథారిటీ




**కర్నూలు :** రాష్ట్రంలో రగ్బీ క్రీడాభివృద్ధి పై రాష్ట్ర ప్రభుత్వము ఉన్నతాధికారులతో సమీక్ష సానుకూలంగా జరిగిందని రాష్ట్ర రగ్బీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు తెలిపారు. మంగళగిరి లోని సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చీఫ్ సెక్రటరీ ప్రద్యుమ్న, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ భరణి, రగ్బీ ఇండియా ఫెడరేషన్ అధ్యక్షులు రాహుల్ బోస్, ఫెడరేషన్ అధికారి సందీప్ లతో భేటీ జరిగింది అన్నారు. ఫిదా అభివృద్ధికి మౌలిక సదుపాయాల ఏర్పాటు కోచ్ ల నియామకం, జాతీయ స్థాయి పోటీల నిర్వహణ, అకాడమీ ఏర్పాటు వంటి అంశాలపై చర్చించి అమలు చేసేందుకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఉన్నతాధికారులు సానుకూలంగా వ్యవహరించినందుకు రాష్ట్ర రగ్బీ అసోసియేషన్ కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్రంలో కీలక ఖనిజాల అన్వేషణపై ప్రభుత్వం ఫోకస్

**పలు సంస్థలతో ఎంఓయూలు**

**కడప బేసిన్ పరిధిలోని వేంపల్లె పరిసరాల్లో లిథియం, గాలియం ఖనిజాల నిక్షేపాలపై విస్తృతస్థాయి అన్వేషణకు చర్యలు**

**సీఎస్ఐఆర్ ఎన్‌జీఆర్ఐ, రాష్ట్ర గనులు, భూగర్భ శాఖల మధ్య సీఎం చంద్రబాబు సమక్షంలో ఎంఓయూలు**



రాష్ట్రంలో కీలక ఖనిజాల అన్వేషణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. కడప బేసిన్ పరిధిలోని వేంపల్లె పరిసరాల్లో లిథియం, గాలియం ఖనిజాల నిక్షేపాలపై విస్తృత స్థాయి అన్వేషణకు చర్యలు చేపడుతోంది. ఈ మేరకు సీఎస్ఐఆర్ నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్‌జీఆర్ఐ), రాష్ట్ర గనులు భూగర్భశాస్త్ర శాఖల మధ్య ఎంఓయూ కుదిరింది. సీఎం చంద్రబాబు సమక్షంలో ఎన్‌జీఆర్ఐ-రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకున్నాయి.తుమ్మలపల్లె, పరిసర ప్రాంతాల్లో ఎన్‌జీఆర్ఐ నిర్వహించిన ప్రాథమిక పరిశోధనల్లో లిథియం, గాలియం ఖనిజాల ఆనవాళ్లు గుర్తించారు. లిథియం గరిష్ఠంగా 1,000 పీపీఎం, గాలియం 250 పీపీఎం వరకు ఉన్నట్లు అంచనా వేశారు. దీనిపై మరింత అధ్యయనం చేసేందుకు ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు. నేషనల్ మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ ట్రస్ట్ నుంచి 100 శాతం నిధులతో రూ.140 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు.ఏపీలోని గనుల రంగంలో పరిశోధన, టెక్నాలజీ, స్కిల్ డెవలప్మెంట్ వంటి అంశాలకు సంబంధించి ఐఐటీ(ఐఎస్ఎం) ధన్‌బాద్ టెక్స్‌మిన్, గనుల శాఖ మధ్య సీఎం సమక్షంలో మరో ఎంఓయూ కుదిరింది. దీని ద్వారా రాష్ట్రంలో గనులకు సంబంధించి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఐఐటీ(ఐఎస్ఎం) ధన్‌బాద్ ఏర్పాటు చేయనుంది. ఈ ఎంఓయూ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, గనుల శాఖకు చెందిన ఉన్నతాధికారులు, ఆయా సంస్థలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు.62 వేల చదరపు కి.మీ. పరిధిలో : మరోవైపు అత్యంత కీలకంగా భావించే 27 ఖనిజాలు మన రాష్ట్రంలో 62 వేల చదరపు కి.మీ. పరిధిలో ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో కచ్చితంగా ఎక్కడెక్కడ ఎంత మేరకు నిల్వలు ఉన్నాయో తేల్చేందుకు ఖనిజాన్వేషణ చేయాల్సి ఉంది. ఇందుకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వ రంగ, ప్రైవేటు సంస్థలకు ఖనిజాన్వేషణ చేసేందుకు అనుమతులు ఇచ్చి, నిక్షేపాలు ఖరారుచేసిన తర్వాత లీజులు కేటాయింపుపై ప్రభుత్వం దృష్టి పెట్టనుంది. ఇందులో భాగంగా 27 రకాల ఖనిజాలు లభించే 125 ప్రాంతాలను మినరల్ ప్రొటెన్షియల్ ప్రాంతాలుగా మ్యాపింగ్ చేశారు.కేంద్ర ప్రభుత్వానికి చెందిన జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ), మెటల్ ఎక్స్‌ప్లోరేషన్, కన్సల్టెన్సీ లిమిటెడ్ (ఎంఈసీఎల్), అటామిక్ మినరల్స్ డైరెక్టరేట్ ఫర్ ఎక్స్‌ప్లోరేషన్, రీసెర్చ్ (ఏఎండీ), కేంద్రం అనుమతించిన కొన్ని ప్రైవేటు సంస్థలు, వివిధ ఖనిజాలు ఎక్కడెక్కడున్నాయో అన్వేషణ చేస్తుంటాయి. మన రాష్ట్ర పరిధిలో ఎవరికివారుగా అన్వేషణ చేయడం వల్ల, వీటిపై కచ్చితమైన సమాచారం ఉండటంలేదు. దీంతో రాష్ట్రప్రభుత్వం ఖనిజ లభ్యత ఉన్న ప్రాంతాలను మ్యాపింగ్ చేసి నిర్దిష్టమైన సమాచారం అందుబాటులో ఉంచేలా ఏర్పాటు చేసింది.రాష్ట్రంలో అత్యధికంగా 31 ప్రాంతాల్లో ప్రస్తుతం కేంద్రం రేర్‌ఎర్త్ మినరల్స్ వంటి క్రిటికల్ మినరల్స్‌పై ప్రత్యేకంగా దృష్టిసారించింది. వీటిని విదేశాల నుంచి దిగుమతి చేసుకోకుండా, మన దేశంలోనే తవ్వితీసి, ఇక్కడి అవసరాలకు వినియోగించుకునేలా చూడాలని భావిస్తోంది. ఇటువంటి క్రిటికల్, స్ట్రాటజిక్ మినరల్స్ మన రాష్ట్రంలో అత్యధికంగా 31 ప్రాంతాల్లో 16,696 చ.కి.మీ. పరిధిలో ఉన్నాయి.11 ప్రాంతాల్లో 14,613 చ.కి.మీ.లో వజ్రాలు లభించేందుకు అవకాశం ఉందని ప్రాథమికంగా గుర్తించారు.బంగారం 1,588 చ.కి.మీ., వెండి 147 చ.కి.మీ.లో లభిస్తుందని గుర్తించారు.సున్నపురాయి, ముగ్గురాయి, ఇనుప ఖనిజం, బాక్సైట్, క్వార్ట్జ్, మైకా వంటి హై వ్యాల్యూ ఖనిజాలు ఎక్కువగా రాయలసీమ జిల్లాలు, తర్వాత పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, పశ్చిమగోదావరి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో ఉన్నట్లు అంచనా వేశారు.బంగారం, వజ్రాలు, వెండి తదితర ఖనిజాలు సీమ జిల్లాల్లో అధికంగాను, కొంత మేరకు ఎన్టీఆర్, పల్నాడు తదితర జిల్లాల్లో ఉన్నట్లు గుర్తించారు.

# హైదరాబాద్ చుట్టూ నాలుగు ఇండస్ట్రీయల్ పార్కులు యువతకు ఉద్యోగాలు, ఉపాధే లక్ష్యం

**కొత్త పథకం కింద చుట్టూ 4 పారిశ్రామిక పార్కులు . కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యం . కేంద్రం ఈక్విటీగా ఎకరాకు రూ.కోటి చొప్పున ప్రోత్సాహం**



రాష్ట్ర రాజధాని హైదరాబాద్ చుట్టూ కొత్తగా నాలుగు పారిశ్రామిక పార్కులు రానున్నాయి. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న భారత్ ఆద్యోగిక్ వికాస్ యోజ న (భవ్య) పథకం కింద టీజీఐఐసీ భూముల్లో త్వరలో ఇవి ఏర్పాటు కాబోతున్నాయి. మెట్రో నగరాల శివార్లలో పరిశ్రమలు ఉంటే అక్కడి యువతకు మరిన్ని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్న భావనతో కేంద్ర ప్రభుత్వం 'భవ్య' పేరుతో కొత్త పథకాన్ని ప్రారంభించి అమలు చేస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంలో దేశవ్యాప్తంగా వంద ఇండస్ట్రీయల్ పార్కులు నెలకొల్పాలనేది ఈ పథకం ముఖ్య లక్ష్యం.పరిశ్రమలకు ఆ భూమి : ఇందులో భాగంగా వంద నుంచి వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో ఒక్కో పార్కును నెలకొల్పుతారు. కేంద్రం ఈక్విటీగా ఎకరాకు రూ.కోటి చొప్పున నిధులను ఇస్తుంది. ఆ నిధులతో రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక పార్కుల్లో అత్యాధునిక పారిశ్రామిక మౌలిక వసతులు, సౌకర్యాలను సమకూరుస్తుంది. తదుపరి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, బహుళజాతి సంస్థలు స్థాపించనున్న పరిశ్రమలకు ఆ భూమిని కేటాయిస్తారు.వ్యూహాత్మకంగా ప్రాంతాల ఎంపిక భవ్య పార్కుల ఏర్పాటుకు టీజీఐఐసీ అధికారులు ఇప్పటికే నగరం చుట్టూ ఉన్న వ్యూహాత్మక ప్రాంతాలను ఎంపిక చేశారు. రవాణా సహా ఇతర సదుపాయాలు ఉండే, హైదరాబాద్‌కు 30 నుంచి 40 కిలో మీటర్ల దూరంలో టీజీఐఐసీకి ఉన్న భూములను పరిశీలించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు, కందుకూరు మండలం తిమ్మాపూర్, మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలం మాదారం, యాదాద్రి-భువనగిరి జిల్లాలోని దండుమల్కాపూర్ గ్రామాలు కొత్త పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటుకు అనువుగా ఉంటాయని ప్రాథమికంగా నిర్ణయానికి వచ్చారు. తిమ్మాపూర్, మాదారం గ్రామాలు ఔటర్ రింగ్‌రోడ్డుకు సమీపంలో ఉంటే ఎలిమినేడు భారత్ ఫ్యూచర్ సిటీకి ఆరేడు కిలోమీటర్ల దూరంలోనే ఉంది. హైదరాబాద్-విజయవాడ నేషనల్ హైవేపై ఉండే దండు మల్కాపూర్‌లో ఇప్పటికే కొన్ని పరిశ్రమలు కొనసాగుతున్నాయి.చకచకా కేటాయింపులు, పరిశ్రమల నిర్మాణం : కొత్తగా ఏర్పాటు కానున్న పారిశ్రామిక పార్కుల్లో పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలు, మల్టీ నేషనల్ కంపెనీలకు దరఖాస్తు చేసుకున్న వెను వెంటనే స్థలాలు కేటాయించేలా వేగంగా పరిశ్రమలు నిర్మించేలా టీజీఐఐసీ అధికారులు కార్యాచరణ రూపొందించారు. నాలుగు పారిశ్రామిక కారిడార్లలో వేటికవే భిన్నంగా ఉండేలా ముందస్తు ప్లాన్‌లను సిద్ధం చేశారు.తిమ్మాపూర్ భారత్ ఫ్యూచర్ సిటీ, మహేశ్వరం పారిశ్రామికవాడకు దగ్గర్లో ఉండడంతో సెమీకండక్టర్ ఆధారిత పరిశ్రమలను స్థాపించేలా మాస్టర్‌ప్లాన్ రచించారు.మాదారంలో ఐటీ, హార్డ్‌వేర్ రంగాలకు సంబంధించిన పరిశ్రమలకు ప్రాధాన్యం ఇస్తామని టీజీఐఐసీ అధికారులు తెలిపారు.దండుమల్కాపూర్‌లో ఇంజినీరింగ్ యంత్రాలు, పరికరాలకు సంబంధించిన పరిశ్రమలు ఏర్పాటు చేస్తారు.ఎలిమినేడులో ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం అందించనున్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో 6 కొత్త పైలట్ శిక్షణ కేంద్రాలు

**కర్నూలు, రాజమహేంద్రవరం, కడపలో ఏర్పాటు**

**రాష్ట్రంలో ఆరు కొత్త పైలట్ శిక్షణా కేంద్రాలు**

**విమానయాన రంగం అభివృద్ధికి అనువైన ఎకోసిస్టమ్‌పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి**




రాష్ట్రంలో ఆరు కొత్త పైలట్ శిక్షణా కేంద్రాలను (ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్స్) ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ(ఏపీఏడీసీఎల్) నిర్వహణలోని కర్నూలు విమానాశ్రయంతో పాటు కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ) నిర్వహణలోని రాజమహేంద్రవరం, కడప విమానాశ్రయాల్లో వాటిని ఏర్పాటు చేయనున్నారు.పరిశీలనలో ప్రతిపాదనలు తిరుపతి విమానాశ్రయంలోనూ ఎఫ్‌టీవోల ఏర్పాటుకు అనుమతులు ఇచ్చే అంశాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(డీజీసీఏ) నుంచి అనుమతి పొందిన ప్రైవేటు సంస్థలు ఎఫ్‌టీవోలను ఏర్పాటు చేయనున్నాయి. విమానయాన రంగం అభివృద్ధికి అనువైన ఎకోసిస్టమ్‌పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. విమానాశ్రయాల్లో ఉన్న ట్రాఫిక్ విమానాల రాకపోకల ఆధారంగా ఎఫ్‌టీవోల ఏర్పాటుకు అనుమతులు ఇచ్చే ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయని ఏపీఏడీసీఎల్ ఎండీ ప్రవీణ్ ఆదిత్య తెలిపారు.టెండర్ల ప్రక్రియ ప్రారంభం : కర్నూలు విమానాశ్రయంలో రెండు ఎఫ్‌టీవోల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. అందులో ఒకటి ఈ నెల 22న ప్రారంభం కానుంది. డిసెంబరు నాటికి రెండోది అందుబాటులోకి వస్తుందని అధికారులు తెలిపారు. ఏఏఐ నిర్వహణలోని రాజమహేంద్రవరం విమానాశ్రయంలో రెండు ఎఫ్‌టీవోల ఏర్పాటుకు టెండర్ల ప్రక్రియ పూర్తయింది. ఆరు నెలల వ్యవధిలో అవి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. తాజాగా కడప విమానాశ్రయంలో రెండు ఎఫ్‌టీవోలు ఏర్పాటు చేయాలని ఏఏఐ నిర్ణయించింది. వాటికి టెండర్ల ప్రక్రియ ప్రారంభించింది.చిన్న ఫ్లైట్ల ద్వారా శిక్షణ : ఒక్కో ఎఫ్‌టీవో ద్వారా 30-40 మందికి పైలట్ శిక్షణ అందించే అవకాశం ఉంటుంది. ఈ తరహా శిక్షణ ఇప్పటి వరకు రాష్ట్రంలో అందుబాటులో లేదు. శిక్షణ ఇచ్చే సంస్థలు విమానాశ్రయంలోనే రన్‌వేకు అనుసంధానంగా హ్యాంగర్(పార్కింగ్ ప్లేస్) ఏర్పాటు చేస్తాయి. చిన్న ఫ్లైట్ల ద్వారా శిక్షణ అందిస్తాయి. కమర్షియల్ విమానాలు నడిపేందుకు పైలట్ లైసెన్సు కోసం కనీసం 180 గంటలు ఫ్లైట్ ట్రైనింగ్ చేయాలి. అలాంటి వారికి రాష్ట్రంలో శిక్షణ అందుతుంది.ఏడీసీఎల్ పరిధిలోకి నాగార్జున సాగర్ ఎయిర్ స్ట్రిప్ ఉమ్మడి రాష్ట్రంలో నాగార్జున సాగర్‌లో ఉన్న ఎయిర్ స్ట్రిప్ వినియోగించుకుని ఎఫ్‌టీవో ఏర్పాటుకు రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ(ఏడీసీఎల్) అనుమతి పొందింది. ఈ భూములు జలవనరుల శాఖ పరిధిలో ఉన్నాయి. ఇక్కడ కొత్త విమానాశ్రయాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అందుకనుగుణంగా ఎయిర్ స్ట్రిప్ ఉన్న ప్రాంతాన్ని ఏపీఏడీసీఎల్‌కు బదిలీ చేసే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

# ఉచిత పథకాలపై తెలంగాణ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు రాష్ట్రం ప్రమాదంలో పడుతుందని వ్యాఖ్య

**ఉచిత పథకాలతో రాష్ట్రంపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందన్న హైకోర్టు**

**ప్రజలు వర్క్ కల్చర్ మర్చిపోతున్నారని ఆందోళన**

**ఐఫోన్ పట్టుకున్న వాళ్లు కూడా ఉచితాల కోసం ఎదురు చూస్తున్నారని మండిపాటు**




రాష్ట్రంలో ఉచిత పథకాల అమలు, వాటి ఆర్థిక భారంపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ సంచలన వ్యాఖ్యలు చేసింది. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ ధర్మాసనం... చట్టబద్ధమైన ప్రక్రియ, అసెంబ్లీ తీర్మానం లేకుండా కేవలం జీవోల ఆధారంగానే ప్రజాధనాన్ని వెచ్చించే పథకాలను ఎలా కొనసాగిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. నాలుగు వారాలు గడిచినా ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఈ పథకాల అమలుపై తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు మధ్యంతర 'స్టే' విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది.రాష్ట్ర బడ్జెట్ అంచనాలు, రాబడిని విశ్లేషిస్తూ ఆదాయంలో మెజారిటీ భాగం జీతాలు, అప్పులు, సంక్షేమ పథకాలకే సరిపోతే అభివృద్ధికి కేవలం కొన్ని వేల కోట్లు మాత్రమే మిగులుతున్నాయని న్యాయస్థానం గుర్తుచేసింది. అర్హులైన పేదలకు సహాయం చేయడం సమంజసమే అయినా, శ్రీమంతులకు కూడా ఉచితాలు అందజేస్తుండటం ఆర్థిక వ్యవస్థను డేంజర్ జోన్‌లోకి నెడుతోందని వ్యాఖ్యానించింది.పల్సర్ బైక్, ఐఫోన్ పట్టుకుని ఉచిత బియ్యం తీసుకుంటున్న పరిస్థితులు ఉన్నాయని.. ఫలితంగా ఇక్కడి ప్రజలు పని కల్చర్ మర్చిపోయారని ఆవేదన వ్యక్తం చేసింది. వ్యవసాయ పనులకు కూలీలు దొరక్క ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులను తెచ్చుకోవాల్సి వస్తోందని, ఇలాగే ఉంటే భవిష్యత్తులో 'ఒకప్పుడు మనుషులు పని చేసేవారట' అని మ్యూజియంలో ప్రదర్శనగా పెట్టాల్సి వస్తుందని తీవ్ర వ్యాఖ్యలు చేసింది.రాజకీయాల కోసం ఒక్క తెల్ల రేషన్ కార్డును కూడా తొలగించే ధైర్యం చేయడం లేదని, ఐఫోన్లు, ఐప్యాడ్లు పట్టుకున్న వారూ ఉచితాల కోసం చూస్తున్నారని తెలిపింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ఎంతటి కుబేరుడైనా డబ్బులన్నీ అయిపోయి చివరికి పనికి ఆహార పథకం కూలీగా మారక తప్పదని, రేపటి తరం భవిష్యత్తు అత్యంత ప్రమాదంలో పడుతుందని హెచ్చరిస్తూ విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

# బ్యారేజీల డిజైన్లను కేంద్ర జలసంఘం ఆమోదించాకే అమలు సాంకేతిక కమిటీ సూచనలు ఇవే

**కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ డిజైన్లపై సాంకేతిక కమిటీ సూచన**

**మేడిగడ్డ ఏడో బ్లాక్‌కు ప్రత్యామ్నాయాలు తయారు చేయాలని సిఫారు**



మేడిగడ్డ బ్యారేజీ భద్రత, సుస్థిరతను పరిగణనలోకి తీసుకొని డిజైనర్ సంస్థ ఏడో బ్లాక్‌కు మూడు, నాలుగు ప్రత్యామ్నాయాలు తయారు చేయాలని బ్యారేజీల పునరుద్ధరణపై ఏర్పాటైన సాంకేతిక కమిటీ సిఫార్సు చేసింది. బ్యారేజీల డిజైన్లను కేంద్ర జలసంఘం పరిశీలించి, ఆమోదించాకే అమలు చేయాలని నిర్ణయించింది. జియో టెక్నికల్ ఇన్వెస్టిగేషన్లను దిల్లీలోని సెంట్రల్ సాయిల్ అండ్ మెటల్ రీసెర్చ్ స్టేషన్‌తో పరిశీలన చేయించాలని సూచించింది. కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) మెంబర్ టెక్నికల్ సమీర్ కుమార్ శుక్లా ఛైర్మన్‌గా ఏర్పాటైన సాంకేతిక కమిటీ మొదటి సమావేశం జులై 31న దిల్లీలో జరిగింది.కమిటీలో సభ్యులుగా ఉన్న తెలంగాణ నీటిపారుదల శాఖ అధికారులు, పుణెలోని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ శాస్త్రవేత్తలు, సీడబ్ల్యూసీ ప్రతినిధులు, డిజైన్ కన్సల్టెన్సీ ఆఫీ ప్రతినిధులు సైతం ఈ సమావేశంలో పాల్గొని బ్యారేజీలకు ఇప్పటివరకు చేసిన పరీక్షలు, వచ్చిన ఫలితాలు, పెండింగ్‌లో ఉన్న పరీక్షలు, భవిష్యత్ కార్యాచరణ ఇలా అన్ని అంశాలపై చర్చించారు. సమావేశ మినిట్స్‌ను సాంకేతిక కమిటీ సభ్య కార్యదర్శి ఖయ్యూం మహమ్మద్ నీటిపారుదల శాఖకు పంపారు. దీని ప్రకారం సమావేశంలో చర్చించి తీసుకొన్న ముఖ్యమైన నిర్ణయాలు ఇలా ఉన్నాయి.ఆ రెండు బ్యారేజీలకు నష్టం లేదు రాష్ట్ర నీటిపారుదల శాఖలోని టన్నెల్-భద్రత విభాగం కార్యదర్శి ఇచ్చిన ప్రజంటేషన్‌లో మేడిగడ్డ బ్యారేజీలో రాఫ్ట్‌కు, పియర్స్‌కు ఎక్కువ నష్టం వాటిల్లిందని, మిగిలిన రెండు బ్యారేజీల్లో ఇంత నష్టం లేదని పేర్కొన్నారు. మే, జూన్ నెలలో అన్ని బ్యారేజీల రాఫ్ట్‌లకు జీపీఆర్ పరీక్షలు పూర్తి చేశామని, జులై 30న ప్రాథమిక ఫలితాలను నీటిపారుదల శాఖకు అందజేశారని తెలిపారు. రాఫ్ట్ వద్ద గుర్తించిన శూన్య ప్రాంతాలను డిజైనర్ విశ్లేషించి గ్రౌండ్ ఇంప్రూవ్‌మెంట్‌కు అవసరమైన చర్యలను ఖరారు చేస్తున్నారు.కాంక్రీటుకు సంబంధించిన పరీక్షలు మూడు బ్యారేజీల్లో పూర్తయ్యాయి. సుందిళ్లలో మాత్రం గేట్లను పరీక్షించాల్సి ఉంది. జియో టెక్నికల్‌కు సంబంధించి బోర్‌హోల్స్ ద్వారా నమూనాలు సేకరించి పరీక్షలకు పంపారు. ఆగస్టు మధ్యంతరానికి దాని ఫలితాలు వచ్చే అవకాశముంది. బ్యారేజీల పునాదులకు సంబంధించిన మోడలింగ్‌కు ఈ ఫలితాలు తప్పనిసరని డిజైనర్ తెలిపారు. మిగిలిన పరీక్షలనూ ముగించి సకాలంలో పునరుద్ధరణ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి నీటిపారుదల శాఖ అధికారులకు కమిటీ సూచించింది.జియో టెక్నికల్ పరీక్షల్లో నిర్ధారణ కావాల్సి ఉంది సీకెంట్ ఫైల్ కట్ ఆఫ్, పునాదులతో సహా బ్యారేజీల పరిస్థితిని అంచనా వేసేందుకు జరుగుతున్న జియో టెక్నికల్, జియో ఫిజికల్ పరీక్షల గురించి వివరంగా చర్చ జరిగింది. ఇలా పలు కారణాలతో ప్రస్తుత సీకెంట్ ఫైల్ కట్ ఆఫ్‌ను విశ్వసించలేమని, ప్రత్యామ్నాయంగా దయాఫ్రం వాల్ లేదా ప్లాస్టిక్ కాంక్రీటు వాల్‌ను పరిశీలిస్తున్నట్లు తెలంగాణ కార్యదర్శి ప్రజంటేషన్‌లో వెల్లడించారు. అయితే దీనిలో సీడబ్ల్యూపీఆర్ఎస్ అధికారులు జోక్యం చేసుకొని జీపీఆర్ పరీక్షలో రాఫ్ట్ దిగువన గుంతలు గుర్తించారని, ఇవి జియో టెక్నికల్ పరీక్షల్లో నిర్ధారణ కావాల్సి ఉందని వివరించారు.ఇందుకోసం ట్రెసర్ టెక్నిక్‌ను వినియోగించవచ్చని, దీంతోపాటు ఇంకేమైనా ప్రత్యామ్నాయాలున్నాయేమో చూడాలని కోరారు. నిర్ధారణకు ఇన్వెస్టిగేషన్స్ అవసరమని కమిటీ అభిప్రాయపడింది. బ్యారేజి దిగువన నీళ్లు ఎగిరి పడే ప్రాంతం తగినంతగా లేదని, దీనిని సమగ్రంగా రీడిజైన్ చేయాల్సిన అవసరం ఉందని డిజైనర్ కన్సల్టెన్సీ సంస్థ భావించింది. టెయిల్ వాటర్ రేటింగ్ కర్వ్‌ను నిర్ధారించేందుకు బ్యారేజి వద్ద గేజింగ్ ఏర్పాటు ఉందా అని కమిటీ ప్రశ్నించింది. టెయిల్‌వాటర్ రేటింగ్ కర్వ్‌ను నిర్ధారించుకోవడం చాలా ముఖ్యమని కమిటీ పేర్కొంది.డిజైనర్ సంస్థకు కమిటీ సూచనలు డిజైన్ కోసం జియో టెక్నికల్, జియోఫిజికల్ పారామీటర్స్‌కు సంబంధించిన అన్ని పరీక్షల వివరాలు అందజేయాలని డిజైనర్ సంస్థకు కమిటీ సూచించింది. జీపీఆర్, క్రాస్‌హోల్ సిస్మిక్‌తో సహా అన్ని పరీక్షలు ప్రాధాన్యంగా పూర్తి చేయాలని, డిజైనర్ ఇచ్చిన జాబితా ప్రకారం ఉండాలని నీటిపారుదలశాఖకు కమిటీ సూచించింది. పునాదులు, నేల స్వభావానికి సంబంధించిన జియో టెక్నికల్ ప్రాపర్టీస్ అన్నీ డిజైనర్‌కు అందజేయాలని, సేకరించిన నమూనాలను ఫినైట్ ఎలిమెంట్ మోడలింగ్ పద్ధతిని వినియోగించి పరీక్షించాలని పేర్కొంది. రాఫ్ట్ దిగువన అనామలీస్/కేవిటీస్ ఉన్నట్లు జీపీఆర్ పరీక్షలో వచ్చిన ఫలితాలను నిర్ధారించుకొనేందుకు ప్రత్యామ్నాయ ఇన్వెస్టిగేషన్ల గురించి ఆలోచించాలని సీడబ్ల్యూపీఆర్ఎస్ సంస్థకు కమిటీ సూచించింది.బ్యారేజీల స్ట్రక్చర్ భద్రత పరీక్షల గురించి వివరంగా చర్చ జరిగింది. నిర్దిష్ట వ్యవధిలోగా నిర్ణయాలు అమలు చేయడానికి ఇన్వెస్టిగేషన్స్, మోడల్ స్టడీస్‌కు సంబంధించిన డేటా డిజైనర్‌కు అందుబాటులో ఉండేలా చూడాలని, పునరావాసం సరిగా జరిగేలా చూడాలని, రాష్ట్ర డ్యామ్ సేఫ్టీ అథారిటీ అధికారులను కూడా భాగస్వాములను చేయాలని కమిటీ తెలంగాణ నీటిపారుదల శాఖ అధికారులకు సూచించింది. వచ్చే సమావేశంలోగా బ్యారేజీల పునరావాసం, పునరుద్ధరణకు సంబంధించి పలు ప్రత్యామ్నాయాలను సూచించాలని డిజైనర్ సంస్థను కోరింది. నీటి ప్రవాహానికి సంబంధించి బ్యారేజీల పనితీరుపై అంచనా వేసి నిర్ధారణకు రావాలని, త్రీడీ మోడల్ స్టడీస్‌ను వినియోగించుకొని డిజైన్ ప్రక్రియను పూర్తి చేయాలని, డిజైన్లు, డ్రాయింగులు అమలు చేయడానికి ముందుగా కేంద్ర జలసంఘం పరిశీలించాలని, అవసరమైన డాక్యుమెంట్లను ఎప్పటికప్పుడు సీడబ్ల్యూ అందజేయాలని డిజైనర్ కన్సల్టెన్సీ ఆఫీకి సాంకేతిక కమిటీ సూచించింది.

# రాజమండ్రి సమీపంలో భారీగా గంజాయి పట్టివేత ఇద్దరి అరెస్ట్

**రాజమండ్రి వద్ద సుమారు 26 కేజీల గంజాయి స్వాధీనం.కారులో తరలిస్తుండగా ఇద్దరు వ్యక్తుల అరెస్ట్ . సీలేరు నుంచి విజయవాడకు అక్రమ రవాణా . స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ.4.29 లక్షలు . పరారీలో ఉన్న మరో ఇద్దరి కోసం పోలీసుల గాలింపు**



తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి సమీపంలో పోలీసులు భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సీలేరు ఏజెన్సీ ప్రాంతం నుంచి విజయవాడకు కారులో అక్రమంగా తరలిస్తున్న 25.970 కిలోల గంజాయిని పట్టుకుని, ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు.ఈ కేసుకు సంబంధించిన వివరాల్లోకి వెళ్తే.. రాజానగరం పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా ఉన్న ఒక కారును ఆపి సోదా చేయగా, మూడు పాలిథిన్ సంచుల్లో నిల్వ చేసిన గంజాయి లభ్యమైంది. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.4.29 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు.నిందితులను ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం సరిపల్లె గ్రామానికి చెందిన దులపల్లి సుజీవ్ కుమార్, మొదుగు నరేష్‌గా గుర్తించారు. వారి వద్ద నుంచి ఒక కారు, రెండు మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ గంజాయిని విజయవాడకు చెందిన చినంశెట్టి రాజేష్ అనే వ్యక్తికి చేరవేసేందుకు తరలిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. సీలేరులో గంజాయిని సరఫరా చేసిన చింటూ అనే వ్యక్తితో పాటు రాజేష్ ప్రస్తుతం పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై రాజానగరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

# కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలపై హైకోర్టు స్టే

**కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలకు చట్టబద్ధత లేదంటూ పిటిషన్**

**గత విచారణ సందర్భంగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం**

**స్టే విధిస్తూ విచారణను 4 వారాలకు వాయిదా వేసిన హైకోర్టు**




రాష్ట్రంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలును నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పథకాల అమలు కోసం 2014 నుంచి జారీ చేసిన ఎనిమిది ప్రభుత్వ ఉత్తర్వుల (జీవో) అమలుపై కోర్టు స్టే విధించింది. అలాగే వీటి కింద ఎంపికైన లబ్ధిదారులకు ఎటువంటి చెల్లింపులు చేయకూడదని ఆదేశించింది. ఈ పథకాలకు సంబంధించిన జీవోలను సవాలు చేస్తూ న్యాయవాది విజయ్ గోపాల్ వ్యక్తిగత హోదాలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బుధవారం జస్టిస్ ఎన్.వి.శ్రవణ్‌కుమార్ ఈ అంశంపై విచారణ చేపట్టారు. వాదనల సందర్భంగా ఈ పథకాల అమలు కోసం జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులకు రాజ్యాంగపరమైన చెల్లుబాటు లేదని పిటిషనర్ వాదించారు.ఏ ప్రమాణాల ప్రాతిపదికో స్పష్టం చేయలేదు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన అవివాహిత యువతులకు ఆర్థిక సహాయం అందించే లక్ష్యంతో ప్రభుత్వం 2014లో ఈ పథకాలను ప్రారంభించి, వివిధ ప్రభుత్వ ఉత్తర్వులను జారీ చేసిందని న్యాయవాది విజయ్‌గోపాల్ ధర్మాసనానికి తెలిపారు. తదనంతరం వీటి పరిధిని బీసీ, ఈబీసీ వర్గాలకు కూడా విస్తరించిందన్నారు. ఎటువంటి చట్టపరమైన నిబంధనల మద్దతు లేకుండానే ఈ పథకాలను రూపొందించి అమలు చేశారన్నారు. ఆదాయ పరిమితులతో సహా అర్హత ప్రమాణాలను ఏ ప్రాతిపదికన నిర్ణయించారనే దానిపై ఎటువంటి స్పష్టత ఇవ్వడం లేదన్నారు.ఆ అధికారం కార్యనిర్వాహక శాఖకు లేదు : ఈ పథకాల కోసం భారీ మొత్తంలో ప్రజా నిధులను ఖర్చు చేయడం రాజ్యాంగ విరుద్ధమని న్యాయవాది కోర్టుకు విన్నవించారు. కార్యనిర్వాహక శాఖ వీటి అమలుకు సంబంధించిన మార్గదర్శకాలను రూపొందించడం ఆమోదయోగ్యం కాదన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 246 ప్రకారం చట్టాలను రూపొందించే అధికారం పూర్తిగా పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలకే ఉంటుందన్నారు. అటువంటి విధానాలను రూపొందించే అధికారాన్ని కార్యనిర్వాహక శాఖ తన చేతుల్లోకి తీసుకోకూడదని న్యాయవాది కోర్టుకు వినిపించారు.ఏజీ ఇప్పటికీ కౌంటర్ దాఖలు చేయలేదు ఏదైనా నిర్దిష్ట వర్గం అభివృద్ధికి సంబంధించిన నిర్ణయం తప్పనిసరిగా శాసనపరమైన పరిధిలోనే ఉండాలంటూ న్యాయవాది విజయ్‌గోపాల్ న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ఈ ప్రభుత్వ ఉత్తర్వులు పూర్తిగా రాజకీయ ప్రయోజనాల కోసమే జారీ చేశారన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా పొందిన సమాచారం ప్రకారం 2014 నుంచి ఈ పథకాల కోసం రూ.13 వేల కోట్లకు పైగా ఖర్చు చేశారన్నారు. గత విచారణ సమయంలో అడ్వకేట్ జనరల్ హాజరై చట్టపరమైన అనుమతులకు సంబంధించిన కౌంటర్ అఫిడవిట్‌ను దాఖలు చేస్తామని ఇప్పటి వరకు ఎటువంటి కౌంటర్ దాఖలు చేయలేదన్నారు. దానికి బదులుగా ప్రభుత్వ న్యాయవాది మరోసారి గడువు పొడిగింపును కోరుతున్నారన్నారు.స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ ఈ అంశంపై అదనపు అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్ ఖాన్ ఈ పథకాలు ప్రజా సంక్షేమ కార్యక్రమమని, వీటి కింద నిరుపేదలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతులు లబ్ధి పొందుతున్నారని న్యాయమూర్తికి తెలిపారు. వివిధ శాఖల నుంచి సమాచారం రావాల్సి ఉన్నందున కౌంటర్ దాఖలు చేయడంలో ఆలస్యమైందన్నారు. అందుకు మరో 4 వారాల గడువు కావాలని ఏఏజీ ధర్మాసనాన్ని కోరారు. ఈ మేరకు గడువు ఇచ్చిన హైకోర్టు అప్పటివరకు కల్యాణ లక్ష్మి షాదీ, ముబారక్ పథకాలపై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కౌంటర్ అఫిడవిట్‌లను దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను సెప్టెంబర్ 9కి వాయిదా వేసింది.

# శారీరక, మానసిక ఆరోగ్యం కోసం రోజూ 30 నిముషాలు ఓం పఠించి చూడండి..



హిందూ ధర్మంలో ఓం శబ్దానికి ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉంది. "ఓం" అనేది ఆది శబ్దంగా పరిగణించబడుతుంది. ధ్యానం లేదా యోగా సెషన్లలో ఓం ను పఠించడం వల్ల శారీరక, ఆధ్యాత్మిక శక్తిని పెంచుతుంది. అంతేకాదు ఏకాగ్రతను పెంపొందించడంతో పాటు దైవంతో సంబంధాన్ని సులభతరం చేయడంలో సహాయపడుతుంది. అయితే రోజూ 30 సార్లు ఓం అని పఠిస్తే కలిగే అద్భుతమైన లాభాలు అనేకం. ఓం శబ్దానికి హిందూ ధర్మంలో విశిష్ట స్థానం ఉంది. ఓం చిహ్నం త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణువు, శివుడితో ముడిపడి ఉంటుంది. "ఓం" ప్రతి భాగం త్రిమూర్తులోని విభిన్న కోణానికి అనుగుణంగా ఉంటుంది.

**విధ్వంసకారుడు, పరివర్తనకర్త అయిన శివుడిని సూచిస్తుంది.**

అటువంటి ఓంకార శబ్దంతో అధ్యత్మికంగానే కాదు శారీరకంగా కూడా అనేక ప్రయోజనాలు ఇస్తుందని ఓ బాలిక నిరూపించింది. ఓం శారీరక మానసిక అలసట దూరమవుతుందని పద్నాలుగేళ్ల బాలిక పశ్చిమ్ బెంగాల్ ప్రభుత్వం నిర్వహించిన సైన్ ప్రదర్శనలో ప్రయోగాత్మకంగా నిరూపించింది. ఆ బాలిక నిరూపించిన విధానం శాస్త్రవేత్తలను కూడా ఆకట్టుకుంది. కోల్‌కతాలోని అడమ్స్ వరల్డ్ స్కూల్లో తొమ్మిదో తరగతి చదువుతున్న అన్వేష రాయ్ అనే బాలిక ఓం శబ్దం వినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయని ప్రయోగాత్మకంగా నిరూపించింది. ఇందు కోసం ఆ బాలిక 17 మంది యువతీ, యువకులను ఎంచుకుని వారికి ప్రశాంత వాతావరణంలో ఓంకారాన్ని 30 నిమిషాల పాటు వినిపించింది. తర్వాత వారి శరీరంలోని ఆక్సిజన్, కార్బన్ డయాక్సైడ్ శాతాన్ని లెక్కించింది. ఓం శబ్దంతో విన్న తర్వాత ఆ యువతీ యువకుల శరీరంలో ఆక్సిజన్ పరిమాణం పెరిగి, కార్బన్ డయాక్సడ్ శాతం తగ్గడం గమనించింది. అంతేకాదు రక్తంలో ఆక్సిజన్ శాతం పెరిగి, కార్బన్‌డైయాక్సైడ్, లాక్టిక్ యాసిడ్ నిల్వలు తగ్గి.. అలసట దూరం అవుతుందని నిరూపించింది. అసలు ఓం శబ్దంకి ఉన్న శక్తిని గురించి ఆలోచన తెలుసుకోవాలనే ఆసక్తిని అన్వేష ఉత్తరాఖండ్‌లో చార్ ధామ్ యాత్ర సమయంలో వచ్చినట్లు తెలుస్తోంది. అన్వేష బగేశ్వర్ నుంచి 68 కి.మీ. దూరంలో ఉన్న కేదారినాథ్‌కు కొంతమంది పూజారులు రోజూ కాలినడకన రోజూ నీటిని తీసుకెళ్తున్నారు. ఈ సమయంలో పుజరుల్లో ఎటువంటి ఆయాసం, అలసట కనిపించడం లేదని గుర్తించింది. ఎలా ఇలా అంటూ ఆశ్చర్యంగా ఆ పూజారులను అబ్జర్వ్ చేసింది. అప్పుడు పూజారులు నీటిని తీసుకుని వెళ్తూ.. ఓం కారాన్ని జపిస్తూ వెళ్తున్న విషయాన్నీ గుర్తించింది. ఓం శబ్దమే వారికి శారీరక మానసిక శక్తిని ఇస్తుందని భావించి ఓంకారంపై ప్రయోగాన్ని చేయాలని భావించింది. ఓం శబ్దం ద్వారా శరీరంలో 430 హెర్ట్జ్ ల పౌనః పున్యాలను వెలువడుతున్నట్లు గుర్తించింది. ఈ విషయాన్నీ నిర్ధారించుకోవడానికి వివిధ ల్యాబొరేటరీల్లో ఐదు ప్రయోగాలను నిర్వహించింది.

**30 నిమిషాలు ఓం జపిస్తే ఏమవుతుంది?**

"ఓం" అని 30 నిమిషాలు ఎక్కువసేపు జపించడం వల్ల మనస్సు, శరీరం, ఆత్మపై తీవ్ర ప్రభావాలు ఉంటాయి. ఈ శబ్దం లయబద్ధంగా పునరావృతం చేయడం ధ్యాన స్థితిని ప్రేరేపిస్తుంది. విశ్రాంతిని ప్రోత్సహిస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. "ఓం" కంపనాలు స్వర తంతువుల ద్వారా, శరీరంలో ప్రతిధ్వనిస్తాయి కనుక ఓం కార నాదం నాడీ వ్యవస్థను సానుకూలంగా ప్రభావితం చేస్తుందని, మనస్సును ప్రశాంతపరుస్తుందని, మానసిక స్పష్టతను పెంచుతుందని నమ్మకం. ధ్యానం మనిషిని ట్రాన్స్‌లోకి వెళ్ళేలా చేస్తుంది. దీంతో అంతర్గత శాంతి, ఆధ్యాత్మిక సంబంధాన్ని సులభతరం చేస్తుంది ఓంకారం నుంచి వెలువడే ప్రత్యేక పౌనఃపున్యం కలిగి శబ్దాలు శరీరంలోని న్యూరోట్రాన్స్‌మిటర్స్‌తోపాటు హార్మోన్ల (సెరోటినిన్, డోపమైన్) స్థాయిని పెంచుతాయి. ఈ ప్రక్రియకు రక్తంలో ఆక్సిజన్ స్థాయిలు పెరగడమే కారణమని అన్వేష రాయ్ తెలియజేసింది.

**మరిన్ని ఆధ్యాత్మిక వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి..**

నోట్ : ఈ వార్తలలో ఇవ్వబడిన సమాచారం మత విశ్వాసాలపై ఆధారపడి ఉంది. పాఠకుల ఆసక్తి మేరకు.. పలువురు పండితుల సూచనలు, వారి తెలిపిన అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే.. వీటిలో ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవని పాఠకులు గమనించాలి. టీవీ9 తెలుగు దీనిని ధృవీకరించలేదు

# పీనట్ బటర్ లేదా బాదం బటర్ వీటిలో ఏది ఆరోగ్యానికి ఎక్కువ మేలు చేస్తుంది



ఫిట్‌నెస్ కోసం తినే ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. ఇందులో వేరుశెనగ వెన్న , బాదం వెన్నకు చాలా ప్రాముఖ్యత ఇస్తారు. రెండిటిలో పోషకాలు సమృద్ధిగా, కేలరీలు తక్కువగా ఉంటాయి. అయితే ఈ రెండిటిలో ఏది ఆరోగ్యానికి ప్రయోజనం అనేది తెలుసుకుని ఎంచుకోవడం సరైనది. వేరుశెనగ వెన్న ఎక్కువ ప్రయోజనకరమా లేదా బాదం వెన్న అనేది ఈ రోజు తెలుసుకుందాం. ప్రస్తుతం అనారోగ్యకరమైన జీవనశైలి కారణంగా చాలా మంది ఊబకాయం సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. అటువంటి పరిస్థితిలో ప్రజలు ఫిట్‌నెస్ కోసం వ్యాయామంతో పాటు తినే ఆహారంపై పూర్తి శ్రద్ధ వహిస్తారు. తినే ఆహారంలో ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు వంటి ముఖ్యమైన పోషకాలు ఉండేలా చూసుకుంటారు. ఈ సందర్భంలో వేరుశెనగ వెన్న , బాదం వెన్న చాలా ఇష్టపడతాయి. ఈ రెండు వెన్నలు వ్యాయామం చేసే వ్యక్తుల ఆహారంలో ముఖ్యమైన భాగం. పీనట్ బటర్ లేదా బాదం బటర్ లో ఏది ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది. ఏది ఎంచుకోవడం మంచిది అనే ప్రశ్న తలెత్తుతుంది. రెండు వెన్నలలో పోషకాలు పుష్కలంగా ఉన్నప్పటికీ రెండింటి పోషకాలు భిన్నంగా ఉంటాయి. వేరుశెనగ వెన్నలో ఎక్కువ మొత్తంలో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉన్నాయి. అయితే బాదం వెన్నలో ఎక్కువ విటమిన్ %ఙు% ఉంటుంది. కనుక మీరు పీనట్ బటర్ లేదా బాదం బటర్ లో ఏది ఎంచుకోవాలా అని గందరగోళంగా ఉంటే. ఈ రోజు వేరుశెనగ , బాదం వెన్నలలో ఏది ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందో తెలుసుకుందాం..

**పీనట్ బటర్, బాదం బటర్ న్యూట్రిషన్**

వేరుశెనగ వెన్న, బాదం వెన్న రెండిటిలోనూ పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. వేరుశెనగ వెన్నలో ప్రోటీన్‌తో పాటు ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, విటమిన్ మెగ్నీషియం, ఫోలేట్, భాస్వరం ఉంటాయి. బాదం వెన్నలో విటమిన్ ఎక్కువగా ఉంటుంది. ఇది మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు (మంచి కొవ్వులు), ఫైబర్, కాల్షియం, ఐరన్, పొటాషియం కూడా సమృద్ధిగా ఉంటుంది.

**ఇంట్లో ఫ్రిడ్జ్ ని ఈ దిశలో పెట్టారా.. కష్టాలకు వెల్కం చెప్పినట్లే**

**దేనిలో ఎక్కువ ప్రోటీన్ ఉంటుందంటే**

ఫిట్‌నెస్ ప్రియులకు ప్రోటీన్ చాలా ముఖ్యమైన పోషకాహారం. అలాంటి సందర్భంలో పీనట్ బటర్ లేదా బాదం బటర్ ను ఎంచుకుంటారు. అయితే ఈ రెండింటిలోని ప్రోటీన్ కంటెంట్ తెలుసుకోవాలనుకుంటే.. ఒక చెంచా వేరుశెనగ వెన్నలో 4 గ్రాముల ప్రోటీన్ లభిస్తుంది. అయితే 1 చెంచా బాదం వెన్నలో 3 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. అలాంటి సందర్భంలో కండరాలను నిర్మించేవారికి వేరుశెనగ వెన్న ప్రోటీన్ మంచి మూలం.

**పీనట్ బటర్, బాదం బటర్ లో ఆరోగ్య ప్రయోజనాలు**

వేరుశెనగ వెన్న ప్రోటీన్ మంచి మూలం. అటువంటి పరిస్థితిలో ఇది శాఖాహారులకు ముఖ్యంగా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యానికి (మోనోశాచురేటెడ్ కొవ్వు) మంచిది. ఇది చౌకైన , సులభంగా లభించే వెన్న కూడా. మరోవైపు బాదం వెన్న విటమిన్ %ఙు% మంచి మూలం. ఇది చర్మానికి, యాంటీఆక్సిడెంట్ ప్రయోజనాలకు మంచిది. ఇందులో ఫైబర్ , మెగ్నీషియం కూడా ఉంటాయి. ఇది జీర్ణక్రియ , రక్తంలో చక్కెర నియంత్రణలో సహాయపడుతుంది.

**రెండిటిలో ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందంటే**

మీరు చౌకైన, ప్రోటీన్ అధికంగా ఉండే వెన్నని తీసుకోవాలనుకుంటే వేరుశెనగ వెన్న మంచి ఎంపిక. ఇది శక్తినిచ్చే , గుండెకు ఆరోగ్యకరమైన మోనోశాచురేటెడ్ కొవ్వులతో నిండి ఉంటుంది. మరోవైపు ఫైబర్, విటమిన్ మెగ్నీషియం వంటి పోషకాలకు ప్రాధాన్యత ఇచ్చినా లేదా వేరుశెనగ తింటే అలెర్జీ ఉన్నవారు బాదం వెన్నని ఎంచుకోవడం మంచిది. ఇది చర్మం, జీర్ణక్రియ, రక్తంలో చక్కెర నియంత్రణకు మరింత ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. మొత్తంమీద బడ్జెట్ పరిమితంగా ఉండి.. ప్రోటీన్ కావాలి అనుకుంటే వేరుశెనగ వెన్నను ఎంచుకోండి. అయితే శరీరానికి అధిక మొత్తంలో పోషకాలు కావాలనుకుంటే బాదం వెన్న మరింత ప్రయోజనకరంగా ఉంటుంది.

**మరిన్ని లైఫ్ స్టైల్ న్యూస్ కోసం క్లిక్ చేయండి..**

ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

# రోజుని ఆరోగ్యకరమైన ఈ ఐదు టిఫిన్స్ తో మొదలు పెట్టండి.. పుష్కలమైన శక్తి మీ సొంత



ఆరోగ్యంగా ఉండాలంటే అల్పాహారం స్కిప్ చేయవద్దు అని నిపుణులు చెబుతారు. మన దేశంలో అల్పాహారం విషయంలో కూడా భిన్న రుచులున్నాయి. కొంతమంది ఉదయం టీతో పాటు బ్రెడ్, రస్క్, నమ్కీన్ మొదలైన వాటిని తినడానికి ఇష్టపడతారు. మరికొందరు అల్పాహారంలో బంగాళాదుంప పరాఠా, పూరీ మొదలైన వాటిని కూడా తీసుకుంటారు. అయితే మరికొందరు ఇడ్లీ, ఉప్మా వంటి వాటిని తింటారు. ఈ రోజు రోజుని మొదలు పెట్టే ఆరోగ్యకరమైన అల్పాహారాల గురించి తెలుసుకుందాం, ఇవి ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. పుష్కలంగా శక్తిని ఇస్తాయి. భారతదేశంలో చాలా మంది ఉదయం టీతో రోజుని ప్రారంభిస్తారు. అల్పాహారం పేరుతో టీతో పాటు కుకీలు, బిస్కెట్లు, నమ్కీన్ మొదలైన వాటిని తీసుకుంటారు. ఇవి శరీరానికి దాదాపు ఎటువంటి పోషకాలను అందించవు. పైగా ఆరోగ్యానికి హానికరం. ఉప్పు కలిపిన స్నాక్స్, టీతో బిస్కెట్లు వంటివి తినడం అసిడిటీకి కారణమవుతాయి. ఆరోగ్యకరమైన అల్పాహారం తీసుకోవడం కూడా ముఖ్యం. ఎందుకంటే రాత్రంతా ఏమీ తినకపోవడంతో కడుపు ఖాళీగా ఉంటుంది. కనుక ఉదయం తీసుకునే అల్పాహారం మధ్యాహ్నం భోజనం చేసే వరకు శక్తిని ఇస్తుంది. కనుక టిఫిన్ గా ఆరోగ్యకరమైన ఆహారాలను తీసుకోవడం ముఖ్యం. ఎవరైనా సరైన అల్పాహారం తీసుకోక పోయినా లేదా అల్పాహారంలో ఆరోగ్యకరమైనవి తినకపోయినా త్వరగా అలసిపోవడమే కాదు త్వరగా స్నాక్స్ ని తినాలని కోరుకుంటారు. ఇలా అనారోగ్యకరమైన స్నాక్స్ తినడం వల్ల బరువు పెరుగుతారు. భారతదేశంలో చాలా మంది ఉదయం టీతో రోజుని ప్రారంభిస్తారు. అల్పాహారం పేరుతో టీతో పాటు కుకీలు, బిస్కెట్లు, నమ్కీన్ మొదలైన వాటిని తీసుకుంటారు. ఇవి శరీరానికి దాదాపు ఎటువంటి పోషకాలను అందించవు. పైగా ఆరోగ్యానికి హానికరం. ఉప్పు కలిపిన స్నాక్స్, టీతో బిస్కెట్లు వంటివి తినడం అసిడిటీకి కారణమవుతాయి. ఆరోగ్యకరమైన అల్పాహారం తీసుకోవడం కూడా ముఖ్యం. ఎందుకంటే రాత్రంతా ఏమీ తినకపోవడంతో కడుపు ఖాళీగా ఉంటుంది. కనుక ఉదయం తీసుకునే అల్పాహారం మధ్యాహ్నం భోజనం చేసే వరకు శక్తిని ఇస్తుంది. కనుక టిఫిన్ గా ఆరోగ్యకరమైన ఆహారాలను తీసుకోవడం ముఖ్యం. ఎవరైనా సరైన అల్పాహారం తీసుకోక పోయినా లేదా అల్పాహారంలో ఆరోగ్యకరమైనవి తినకపోయినా త్వరగా అలసిపోవడమే కాదు త్వరగా స్నాక్స్ ని తినాలని కోరుకుంటారు. ఇలా అనారోగ్యకరమైన స్నాక్స్ తినడం వల్ల బరువు పెరుగుతారు.ఆరోగ్యంగా ఉండటానికి మీరు మీ ఆహారంలో వివిధ రకాల ధాన్యాలతో చేసిన ఆహారాన్ని చేర్చుకోవాలి, ఎందుకంటే ఇవి శరీరంలోని పోషకాల లోపాన్ని తీరుస్తాయి. వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారు. ఈ రోజు ఆరోగ్యకరమైన అల్పాహారాల గురించి ఈ రోజు తెలుసుకుంటాము. ఇవి చాలా ఆరోగ్యకరమైనవి కూడా. ఆరోగ్యంగా ఉండటానికి మీరు మీ ఆహారంలో వివిధ రకాల ధాన్యాలతో చేసిన ఆహారాన్ని చేర్చుకోవాలి, ఎందుకంటే ఇవి శరీరంలోని పోషకాల లోపాన్ని తీరుస్తాయి. వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారు. ఈ రోజు ఆరోగ్యకరమైన అల్పాహారాల గురించి ఈ రోజు తెలుసుకుంటాము. ఇవి చాలా ఆరోగ్యకరమైనవి కూడా.తెప్లా: గుజరాతీ ప్రజల అల్పాహారం. తెప్లా, రుచికరమైనది మాత్రమే కాదు. పోషకాలతో కూడా నిండి ఉంటుంది. ఎందుకంటే చాలా మంది దీనిని మల్టీగ్రెయిన్, సాధారణంగా చిక్‌పా , మిల్లెట్ పిండి, గోధుమ పిండితో తయారు చేస్తారు. శీతాకాలంలో కసూరి మెంతిని తెప్లాలో కూడా ఉపయోగిస్తారు. ఇది మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. తెప్లాను వేయించడానికి, శుద్ధి చేసిన నూనెకు బదులుగా దేశీ నెయ్యి లేదా ఇంట్లో తయారుచేసిన వెన్నను ఉపయోగించవచ్చు. తెప్లా: గుజరాతీ ప్రజల అల్పాహారం. తెప్లా, రుచికరమైనది మాత్రమే కాదు. పోషకాలతో కూడా నిండి ఉంటుంది. ఎందుకంటే చాలా మంది దీనిని మల్టీగ్రెయిన్, సాధారణంగా చిక్‌పా , మిల్లెట్ పిండి, గోధుమ పిండితో తయారు చేస్తారు. శీతాకాలంలో కసూరి మెంతిని తెప్లాలో కూడా ఉపయోగిస్తారు. ఇది మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. తెప్లాను వేయించడానికి, శుద్ధి చేసిన నూనెకు బదులుగా దేశీ నెయ్యి లేదా ఇంట్లో తయారుచేసిన వెన్నను ఉపయోగించవచ్చు.మల్టీగ్రెయిన్ పిండి: పెసర పప్పు, శనగపిండి, సుజీ, మొక్కజొన్న పిండి కలిపి మల్టీగ్రెయిన్ చీలా తయారు చేసుకుని అల్పాహారంగా తినవచ్చు. రోజువారీ ఇబ్బందులను నివారించడానికి అన్ని పదార్థాలను కలిపి రుబ్బుకుని సిద్ధంగా ఉంచుకోవచ్చు. ఈ చీలాకు వివిధ రకాల కూరగాయలను జోడించడం వల్ల ఇది మరింత ఆరోగ్యకరమైన అల్పాహారంగా మారుతుంది. మల్టీగ్రెయిన్ పిండి: పెసర పప్పు, శనగపిండి, సుజీ, మొక్కజొన్న పిండి కలిపి మల్టీగ్రెయిన్ చీలా తయారు చేసుకుని అల్పాహారంగా తినవచ్చు. రోజువారీ ఇబ్బందులను నివారించడానికి అన్ని పదార్థాలను కలిపి రుబ్బుకుని సిద్ధంగా ఉంచుకోవచ్చు. ఈ చీలాకు వివిధ రకాల కూరగాయలను జోడించడం వల్ల ఇది మరింత ఆరోగ్యకరమైన అల్పాహారంగా మారుతుంది.సుజీ ఉప్మా లేదా పాన్‌కేక్: ఉదయం గోధుమలతో చేసిన లేదా సుజీ ఉపయోగించి ఉప్మా లేదా పాన్కేక్ తయారు చేసుకోవచ్చు. ఈ రెండు ఆహారాలు కడుపుని ఎక్కువసేపు నిండుగా ఉంచుతాయి. పోషకాలతో కూడా సమృద్ధిగా ఉంటాయి. ఈ రెండు విషయాలలోనూ నూనెను పరిమిత పరిమాణంలో ఉపయోగిస్తారు. కనుక ఇది ఫిట్‌నెస్ దృక్కోణంలో కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. సుజీ ఉప్మా లేదా పాన్‌కేక్: ఉదయం గోధుమలతో చేసిన లేదా సుజీ ఉపయోగించి ఉప్మా లేదా పాన్కేక్ తయారు చేసుకోవచ్చు. ఈ రెండు ఆహారాలు కడుపుని ఎక్కువసేపు నిండుగా ఉంచుతాయి. పోషకాలతో కూడా సమృద్ధిగా ఉంటాయి. ఈ రెండు విషయాలలోనూ నూనెను పరిమిత పరిమాణంలో ఉపయోగిస్తారు. కనుక ఇది ఫిట్‌నెస్ దృక్కోణంలో కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.

**ఓట్స్**: అల్పాహారంలో ఓట్స్ తినడం కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఓట్స్ తో తయారు చేసే ఓట్ ఆహారంలో ఫైబర్, ప్రోటీన్, మాంగనీస్, ఫాస్పరస్, రాగి, ఇనుము, సెలీనియం, విటమిన్ బి1, జింక్, మెగ్నీషియం వంటి అనేక పోషకాలు ఉన్నాయి. ఇవి మీకు శక్తిని ఇవ్వడంలో పాటు మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో ప్రభావవంతంగా ఉంటాయి.

**ఓట్స్**: అల్పాహారంలో ఓట్స్ తినడం కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఓట్స్ తో తయారు చేసే ఓట్ ఆహారంలో ఫైబర్, ప్రోటీన్, మాంగనీస్, ఫాస్పరస్, రాగి, ఇనుము, సెలీనియం, విటమిన్ బి1, జింక్, మెగ్నీషియం వంటి అనేక పోషకాలు ఉన్నాయి. ఇవి మీకు శక్తిని ఇవ్వడంలో పాటు మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో ప్రభావవంతంగా ఉంటాయి.

**బార్లీ**: ఆరోగ్యకరమైన అల్పాహారంగా బార్లీ వంటకాలు బెస్ట్ ఎంపిక. బార్లీ కిచిడి, బార్లీ ఉప్మా, బార్లీ గంజిని ఉదయమే అల్పాహారంగా తీసుకోవచ్చు. బార్లీ గంజిని సిద్ధం చేయడానికి ఎక్కువ సమయం పట్టదు. ఫైబర్ కూడా సమృద్ధిగా ఉంటుంది. బార్లీ శీతలీకరణ ప్రభావాన్ని కలిగి ఉన్న ధాన్యం కనుక వేసవి కాలంలో బార్లీ గంజిని తీసుకోవాలి. మీరు పాలతో తీపి గంజి చేయవచ్చు లేదా ఉప్పు గంజిని పెసలుతో కలిపి తయారు చేసుకోవచ్చు. దీనికి వేరుశనగపప్పు జోడించడం వల్ల రుచితో పాటు పోషకాలు కూడా పెరుగుతాయి.

**బార్లీ**: ఆరోగ్యకరమైన అల్పాహారంగా బార్లీ వంటకాలు బెస్ట్ ఎంపిక. బార్లీ కిచిడి, బార్లీ ఉప్మా, బార్లీ గంజిని ఉదయమే అల్పాహారంగా తీసుకోవచ్చు. బార్లీ గంజిని సిద్ధం చేయడానికి ఎక్కువ సమయం పట్టదు. ఫైబర్ కూడా సమృద్ధిగా ఉంటుంది. బార్లీ శీతలీకరణ ప్రభావాన్ని కలిగి ఉన్న ధాన్యం కనుక వేసవి కాలంలో బార్లీ గంజిని తీసుకోవాలి. మీరు పాలతో తీపి గంజి చేయవచ్చు లేదా ఉప్పు గంజిని పెసలుతో కలిపి తయారు చేసుకోవచ్చు. దీనికి వేరుశనగపప్పు జోడించడం వల్ల రుచితో పాటు పోషకాలు కూడా పెరుగుతాయి.



# ఫ్రిడ్జ్ లో వీటిని ఎలా పెడుతున్నారు ఏ ఏ రాక్ లలో ఏవి పెడుతున్నారు




ఫ్రిడ్జ్ లో అన్నీ పదార్థాలు ఉంచటం ఆరోగ్యానికి మంచిది కాదన్న విషయం మనలో చాలా మందికి తెలియదు. కొన్ని వస్తువులు తక్కువ ఉష్ణోగ్రతలలో నిల్వ చేయకపోతే త్వరగా పాడవుతాయి, ఇంకొన్ని మాత్రం చల్లదనంతో నష్టం వాటిల్లుతుంది. అందుకే సరైన రీతిలో నిల్వ చేసే పద్ధతులు తెలుసుకోవడం అవసరం. బంగాళదుంపలు, ఉల్లిపాయలు వంటి వాటిని చల్లని ప్రదేశంలో ఉంచడం వల్ల తేమ చేరి మొలకలు రావడం జరుగుతుంది. ఇవి గదిలో, గాలి చల్లగా ఉండే చోట ఉంచడం మంచిది. అలాగే క్యారెట్, ముల్లంగి, కాలీఫ్లవర్ వంటి కూరగాయలు మాత్రం తక్కువ ఉష్ణోగ్రతల్లో నిల్వ చేస్తే ఎక్కువ కాలం తాజాగానే ఉంటాయి. ఆకుకూరలు నేరుగా ఫ్రిడ్జ్ లో ఉంచడం వల్ల తేమ చేరి పాడైపోతాయి. వాటిని మొదటగా శుభ్రంగా కడిగి నీరు పూర్తిగా తొలగించిన తర్వాతే ఫ్రిడ్జ్ లో పెట్టాలి. అలాగే కూరగాయలను ప్లాస్టిక్ కవర్ లేదా గట్టి సంచుల్లో ఉంచడం వల్ల గాలి వెళ్లదీయక పాడైపోతాయి. కాబట్టి కాగితపు సంచులు లేకపోతే పలుచటి కాటన్ బట్టలో చుట్టి పెడితే తాజాగా ఉంటాయి. తేమ ఉండే పదార్థాలు ఫ్రిడ్జ్‌లో ఉంచినప్పుడు త్వరగా పాడయ్యే ప్రమాదం ఉంటుంది. కాలీఫ్లవర్, నారింజ, జామలు, క్యారెట్ వంటి పదార్థాలను వాడే ముందు కడగడం మంచిది కానీ నిల్వ చేసే సమయంలో తడిగా ఉంచకూడదు. శుభ్రంగా తుడిచిన తర్వాత ఫ్రిడ్జ్ లో ఉంచితే ఎక్కువ రోజులు నిలుస్తాయి. ఫ్రిడ్జ్ లో ప్రతి రాక్ ను అవసరానికి అనుగుణంగా వాడాలి. ఎగువ భాగంలో ఉడకబెట్టిన పదార్థాలు, మధ్య భాగంలో పాలు, పెరుగు వంటి పదార్థాలు ఉంచితే మంచిది. తలుపులో సాస్ బాటిళ్లు, తాగునీరు వంటి వస్తువులకు స్థానం ఇవ్వాలి. ఏదైనా తినే పదార్థాన్ని ఫ్రిడ్జ్ లో పెట్టేటప్పుడు మూత పెట్టకుండా పెడితే దాని వాసన మారిపోతుంది. అంతేకాదు ఆ వాసన వేరే ఆహార పదార్థాలకు కూడా అంటుకొని అవి కూడా పాడైపోయే ఛాన్స్ ఉంది. అందుకే ఫ్రిడ్జ్ లో ఏది పెట్టినా మూత పెట్టి ఉంచాలి. ఆహారాన్ని క్లాత్, పేపర్ లో చుట్టి నిల్వ చేయడం మంచిదే.. కానీ గట్టిగా చుట్టడం వల్ల గాలి వెళ్లదు. దాంతో వేడి నిలిచిపోతుంది. ఇలా ఉంచిన పదార్థం త్వరగా పాడయ్యే అవకాశం ఉంటుంది. ఈ సూచనలను పాటిస్తే ఫ్రిడ్జ్ వినియోగం వల్ల కలిగే నష్టం నివారించవచ్చు. పదార్థాలు తాజాగా ఉండేలా చూసుకోవచ్చు.

# వేసవి వేడికి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారా..? ఈ జ్యూస్ తాగితే అంతా సెట్ అయిపోతుంది..!



వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతలతో శరీరం నీరసం చెందే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమయంలో శరీరాన్ని చల్లగా ఉంచే ప్రకృతిసిద్ధమైన డ్రింక్ లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వాటిలో బత్తాయి జ్యూస్ అత్యుత్తమమైనదిగా చెప్పవచ్చు. ఈ పండులో విటమిన్ సి, విటమిన్ ఎ, ఫోలేట్, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్, ఐరన్, ఫైబర్ తోపాటు శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు లభిస్తాయి. ఇవన్నీ శరీరానికి అవసరమైన మూలకాలు. ప్రతి రోజు బత్తాయి రసం తాగడం వల్ల ఈ పోషకాలు నిత్యం అందుతాయి వేడి వల్ల శరీరం బలహీనంగా మారినప్పుడు గ్లాసంత బత్తాయి రసం తాగితే తక్షణం శక్తిని తిరిగి పొందే అవకాశం ఉంది. ఇది శరీరాన్ని ఉల్లాసంగా ఉంచుతుంది. వేడి వల్ల ఏర్పడే నీరసం, తలనొప్పి వంటి లక్షణాల నుంచి ఉపశమనం ఇస్తుంది. ఈ జ్యూస్ తాగడం వల్ల లోపలుండే వేడి తగ్గిపోతుంది. వేసవిలో అధికంగా కనిపించే హీట్ స్ట్రోక్ నుంచి రక్షణ లభిస్తుంది. శరీర ఉష్ణోగ్రతను స్థిరంగా ఉంచే సహజ మార్గాల్లో ఇది ఒకటి. విటమిన్ సి శరీరంలో రోగాలకు ప్రతిఘటించే శక్తిని పెంపొందిస్తుంది. ఈ పండు ద్వారా తీసుకునే జ్యూస్ ఈ శక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ప్రతిరోజూ కొద్దిపాటి బత్తాయి రసం తాగటం వల్ల మానసిక శక్తి కూడా ఉత్సాహంగా ఉంటుంది. ఈ డ్రింక్ తాగడం వల్ల చర్మంపై సహజమైన కాంతి కనిపిస్తుంది. వేసవిలో చర్మం పొడిబారే అవకాశం ఎక్కువగా ఉంటే.. బత్తాయి జ్యూస్ తాగడం ద్వారా చర్మం మృదువుగా, ఆరోగ్యంగా మారుతుంది. బత్తాయి రసం జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మలబద్ధకం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను తగ్గించే గుణాలు ఇందులో ఉన్నాయి. వేసవిలో తక్కువ ఆహారం తీసుకునే సమయంలో జీర్ణక్రియ సహజంగా జరిగేందుకు ఇది ఎంతో మేలు చేస్తుంది వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచడం, శక్తిని నిలుపుకోవడం, చర్మ ఆరోగ్యం పరిరక్షించుకోవడం కోసం బత్తాయి జ్యూస్ నిత్యం తీసుకోవడం చాలా ఉపయోగకరం. సహజంగా లభించే ఈ రసం తాగడం వల్ల ఆరోగ్యం ఎంతో మెరుగుపడుతుంది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

# ఇవి తింటే కొలెస్ట్రాల్ కంట్రోల్ లో ఉంటుంది.. గుండెకు మంచిదంటున్నారు నిపుణులు..!



ప్రస్తుత కాలంలో చెడు కొలెస్ట్రాల్ సమస్య చాలా మందిని వేధిస్తోంది. ఇది గుండె ఆరోగ్యానికి ముప్పుగా మారుతోంది. ప్రాసెస్డ్ ఫుడ్ కు బదులుగా డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. రోజూ కొన్ని గింజలను మితంగా తింటే శరీరానికి శక్తి లభించడంతో పాటు గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇప్పటి జీవనశైలి కారణంగా కొలెస్ట్రాల్ స్థాయిలు బాగా పెరిగిపోతున్నాయి. పనిలో ఒత్తిడి, శారీరక శ్రమ తగ్గిపోవడం, వేళకు తినకపోవడం, సరైన ఆహారపు అలవాట్లు లేకపోవడం వంటి కారణాలు చెడు కొలెస్ట్రాల్ పెరగడానికి దారితీస్తున్నాయి. ఇది గుండె ఆరోగ్యానికి ముప్పుగా మారవచ్చు. ఈ సమస్యను ఎదుర్కోవడం కోసం సరైన ఆహారం తీసుకోవడం అవసరం. బాదంలో ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. రోజూ కొన్ని బాదం గింజలు నానబెట్టి తింటే.. శరీరానికి శక్తి అందడమే కాకుండా కొలెస్ట్రాల్ స్థాయిలు సమతుల్యంగా ఉంటాయి. బాదం వల్ల గుండె పనితీరు మెరుగవుతుంది. సహజమైన తీపి కలిగిన ఖర్జూరాల్లో పాలీఫినాల్స్ ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ తగ్గించడంలో సహాయపడతాయి. రోజూ 2 లేదా 3 ఖర్జూరాలు తినడం వల్ల గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడుతుంది. పిస్తా గింజల్లో పోషకాలు అధికంగా లభిస్తాయి. ఇవి శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తొలగించడంలో సహకరిస్తాయి. ఉదయాన్నే 5 నుంచి 6 పిస్తా తినటం వల్ల మంచి ఫలితాలు కనిపిస్తాయి. ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా లభించే వాల్ నట్స్ గుండెకు ఎంతో మేలు చేస్తాయి. ఇవి మంచి కొవ్వులను పెంచుతూ.. చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించే లక్షణం కలిగి ఉంటాయి. ఎండుద్రాక్షలో సహజ తీపిదనంతో పాటు విటమిన్ లు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. రాత్రిపూట నానబెట్టి ఉదయం తినటం చాలా మంచిది. జీడిపప్పులో హెల్తీ ఫ్యాట్స్ ఉన్నాయి. ఇవి శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సాయపడతాయి. అయితే ఎక్కువగా కాకుండా మితంగా రోజూ కొన్ని తీసుకోవాలి. ప్రూన్స్ ఎండబెట్టిన పండ్లు. ఇవి ఫైబర్‌తో నిండి ఉంటాయి. ఫైబర్ వల్ల కొలెస్ట్రాల్ కరిగిపోతుంది. వీటిని స్నాక్ లా లేదా సలాడ్ లో కలిపి తినొచ్చు. పెకాన్స్ అనే గింజల్లో అధికంగా ఫైబర్ ఉంటుంది. ఇవి చెడు కొలెస్ట్రాల్ తగ్గించి గుండెను కాపాడతాయి. శరీర బరువు నియంత్రించడంలో కూడా సహాయపడతాయి. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగడం అనేక సమస్యలకు కారణమవుతుంది. అలాంటి పరిస్థితులు ఎదురుకాకుండా ఉండాలంటే ప్రాసెస్డ్ ఫుడ్ కి బదులుగా డ్రై ఫ్రూట్స్ ను ఆహారంలో చేర్చాలి. ఇవి ఆరోగ్యంగా ఉండేందుకు సహాయపడతాయి, గుండెను కాపాడతాయి. ప్రతిరోజూ తగిన మోతాదులో తీసుకుంటే మెరుగైన ఆరోగ్యాన్ని పొందొచ్చు. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

# మాస్ మహారాజా రవితేజ 'ఇరుముడి' ట్రైలర్ వచ్చేసింది..

మాస్ మహారాజా రవితేజ హీరోగా టాలెంటెడ్ డైరెక్టర్ శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'ఇరుముడి' ట్రైలర్ తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలోని ఎస్.ఆర్.కె.ఆర్. ఇంజనీరింగ్ కాలేజీలో అత్యంత భారీ స్థాయిలో నిర్వహించిన ప్రత్యేక లాంచ్ ఈవెంట్‌లో చిత్ర యూనిట్ ఈ ట్రైలర్‌ను విడుదల చేసింది. ట్రైలర్ ఆద్యంతం సినిమాపై భారీ అంచనాలను పెంచేలా ఉంది. రవితేజను ఇప్పటివరకు ఎన్నడూ చూడని సరికొత్త డిఫరెంట్ వేరియేషన్‌లో ఈ చిత్రంలో చూపించబోతున్నట్లు ట్రైలర్ స్పష్టం చేస్తోంది. ఒకవైపు అదిరిపోయే మాస్ యాక్షన్ ఎలిమెంట్స్, మరోవైపు తండ్రీకూతుళ్ల మధ్య ఉండే హృదయానికి హత్తుకునే ఎమోషనల్ బాండింగ్, అలాగే కథకు తగ్గట్టుగా జోడించిన డివైన్ టచ్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రంలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సాయి కుమార్, బేబీ నక్షత్ర, అజయ్ ఘోష్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ జి.వి. ప్రకాశ్ కుమార్ ఈ సినిమాకు అద్భుతమైన బాణీలు అందిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్ మరియు టీ-సిరీస్ సంయుక్తంగా అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ సినిమా, ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 21న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.

ఆగస్టు 21న గ్రాండ్ రిలీజ్!



# కొలమానం లేని సరదాలు



అగ్ర దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా సమర్పణలో భద్రకాళీ పిక్చర్స్ సంస్థ తెరకెక్కిస్తున్న చిత్రం 'రోమాంచకం'. సుమంత్‌ప్రభాస్, అనంతిక సనిల్ కుమార్ జంటగా నటిస్తున్న ఈ చిత్రం ద్వారా వేణుగోపాల్ రెడ్డి దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. ప్రణయ్‌రెడ్డి వంగా నిర్మాత. సెప్టెంబర్ 3న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో మ్యూజికల్ ప్రమోషన్స్ వేగం పెంచారు. బుధవారం టైటిల్ సాంగ్‌ను విడుదల చేశారు. 'ఈ లోకం ఎంతో కొత్తగా, మారిపోయే ఈ దినం, లోకంలో ఉందీ కేవలం నువ్వు నేను ఇద్దరం, గడియారం లేని సమయాలు, కొలమానం లేని సరదాలు, అంతా మనకు సొంతాలు' అంటూ చంద్రబోస్ రచించిన ఈ పాటకు వాసుకీ వైభవ్ స్వరాల్ని అందించారు. మెలోడీ ప్రధానంగా ఈ పాట సాగింది. ప్రేమ, హాస్యం, ఉత్కంఠ కలబోసిన కథాంశమిదని మేకర్స్ తెలిపారు.

# టాలీవుడ్‌కు శ్రీలీల దూరమవుతోందా? అసలు కారణం ఇదేనా!



ఒకప్పుడు వరుస సినిమాలతో టాలీవుడ్‌లో బిజీగా ఉన్న శ్రీలీల ప్రస్తుతం తెలుగు ప్రాజెక్టుల విషయంలో కాస్త నెమ్మదించినట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం ఆమె చేతిలో కొత్త తెలుగు సినిమా ఏదీ లేకపోవడంతో, టాలీవుడ్‌లో అవకాశాలు తగ్గాయా అనే చర్చ మొదలైంది. దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు దర్శకత్వంలో వచ్చిన 'పెళ్లి సందఢ'తో గుర్తింపు తెచ్చుకున్న శ్రీలీల, ఆ తర్వాత చాలా మంది అగ్ర హీరోల సరసన వరుస అవకాశాలు అందుకుంది. అయితే 'రాబిన్‌హుడ్', 'మాస్ జాతర', 'ఉస్తాద్ భగత్ సింగ్' వంటి సినిమాల ఫలితాలు ఆశించిన స్థాయిలో లేకపోవడం ఆమె కెరీర్‌పై తీవ్ర ప్రభావం చూపినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే శ్రీలీల పూర్తిగా టాలీవుడ్‌కు దూరమవుతున్నారని చెప్పడం తొందరపాటే. ప్రస్తుతం ఆమె తమిళం, హిందీ చిత్రాలపై ఎక్కువగా దృష్టి పెడుతోంది. తమిళ నటుడు ధనుష్‌తో ఓ తమిళ సినిమాలో నటిస్తుండగా, బాలీవుడ్‌లోనూ కార్తీక్ ఆర్యన్, ఇబ్రహీం అలీ ఖాన్ వంటి హీరోలతో ప్రాజెక్టులు చేస్తోంది. తెలుగులో వరుసగా సినిమాలు చేసిన తర్వాత శ్రీలీల ప్రస్తుతం ప్రాజెక్టుల సంఖ్య కంటే విభిన్నమైన కథలు, మంచి పాత్రల కోసం ఇతర భాషల్లో అవకాశాలపై దృష్టి పెడుతున్నట్లు కనిపిస్తోంది. చాలా కాలంగా వరుసగా కమర్షియల్ చిత్రాల్లో హీరోయిన్‌గా శ్రీలీల కనిపించింది. ఇప్పుడు ఇతర పరిశ్రమల్లో తన పరిధిని విస్తరించుకోవడం ద్వారా కొత్త ఇమేజ్‌ను సొంతం చేసుకునే ప్రయత్నం చేస్తున్నట్లు పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.



# 'రాకా'లో గిరిజన రాణిగా?

అల్లు అర్జున్ కథానాయకుడిగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సైన్స్ ఫిక్షన్ మూవీ 'రాకా' ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నది. పురాణ, వేద, వర్తమాన కాలాల్ని అనుసంధానిస్తూ సాగే కథాంశమిదని, పునర్జన్మ, ప్రతీకారం అంశాలు ప్రధానంగా ఉంటాయని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సినిమాలో దీపికా పడుకోన్ కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే కథారీత్యా మరో ఇద్దరు నాయికలకు చోటుందని చెబుతున్నారు. బాలీవుడ్ నుంచి వెలువడుతున్న వార్తల్ని బట్టి ఈ సినిమాలో జాన్వీకపూర్, రష్మిక మందన్న కీలక పాత్రల్లో కనిపించబోతున్నారని తెలిసింది. వారి పాత్రల తీరుతెన్నుల గురించి కూడా బాలీవుడ్ మీడియాలో ఆసక్తికరమైన కథనాలొస్తున్నాయి. జాన్వీకపూర్ గిరిజన రాణి పాత్రలో కనిపిస్తుందని, 'రాకా' కథా ప్రపంచంలో ఆమె పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుందని చెబుతున్నారు. ఇక రష్మిక మందన్న పురాణకాలం నాటి రక్షకురాలి పాత్రలో కనిపిస్తుందని సమాచారం. అయితే ఇవన్నీ కేవలం ఊహాగానాలేనా? వీటిలో ఏమైనా వాస్తవం ఉందా? అనే విషయాల్లో స్పష్టత రావాలంటే చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సిందే అంటున్నారు. 'రాకా' షూటింగ్ ప్రస్తుతం ముంబయిలో జరుగుతున్నది. వచ్చే ఏడాది డిసెంబర్‌లో ఈ సినిమా విడుదలకానుంది.

PUBLISHED AND OWNER BY AVANAGANTI ANIL KUMAR Published at 3-83/A, BADANGPET, BALAPUR, RANGAREDDY District TELANGANA - 500058. Printed at SMILYSONLINE 6-7-48, VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District, TELANGANA - 500070. EDITOR AVANAGANTI ANIL KUMAR PRGI NO. : TGTEL/26/A2290 , CELL : 9133444314